RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 314 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శనివారం 01, ఏప్రిల్ 2023

## తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్

- కేసీఆర్ విజనరీతో రాష్ట్రం ఆర్థిక వృద్ధిలో అగ్రగామి



హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో నిలిచిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విజనరీతో రాష్ట్రం ఆర్థిక వృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్నదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ ఆర్థికంగా అగ్రస్థానంలో నిలుస్తున్నదని ట్విట్టర్‌లో ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్విజనరీతో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నది.

2014-15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,000 మాత్రమే. కానీ సీఎం కేసీఆర్ పటిష్ట ఆర్థిక ప్రణాళికతో మిగతా... 2లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# సమర్థ నాయకత్వంతోనే అభివృద్ధి సాధ్యం

### తెలంగాణలో కెసిఆర్ నాయకత్వం వల్ల అభివృద్ధి పరుగు

### పంచాయితీరాజ్ అవార్డుల పంపిణీలో మంత్రి కెటిఆర్



హైదరాబాద్, మార్చి 31 (ప్రజామంటలు): నాయకుడు సమర్థుడయితే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు తీస్తుందని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణలో ఇప్పుడు సమర్థుడైన సిఎం కెసిఆర్ ఉండడం వల్లనే ఎంతగానో పురోగమించిందని అన్నారు. గ్రామంలో సర్పంచ్ నుంచి రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి వరకు సమర్థమైన నాయకత్వం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయకపోతే అభివృద్ధి జరగదని తేల్చిచెప్పారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ యూనివర్సిటీలో ఉత్తమ గ్రామ పంచాయతీలకు అవార్డులను అందించిన సందర్భంగా మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఏడాదిన్నర పాటు పని చేశాను అని కేటీఆర్ తెలిపారు. గ్రామీణ నేపథ్యం గురించి తనకు చాలా తక్కువ తెలుసు. పల్లెలకు ఏం కావాలి. పల్లెల్లో ఏ అవసరాలు ఉన్నాయో ముఖ్యమంత్రికి బాగా తెలుసు. సర్పంచ్ కంటే ఎక్కువగా కేసీఆర్ ఆలోచిస్తారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన నాయకుడు కాబట్టి.. ప్లలెలను అభివృద్ధి చేస్తున్నారు. ప్లలెకు, ప్లలె ప్రజలకు ఏం కావాలో కేసీఆర్‌కు తెలిసినంతగా దేశంలో ఏ నాయకుడికి తెలియదు. కేసీఆర్ తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు ఎన్ఐఆర్‌డీలో శిక్షణకు హాజరయ్యారు. రాష్ట్రంలోని అన్ని స్థాయిల్లో ప్రజా ప్రతినిధులు ఏం విధులు నిర్వహించాలో అధ్యయనం చేశారు. తొలిసారి గెలిచిన ప్రజాప్రతినిధులకు తమ విధులపై పూర్తి అవగాహన ఉండట్లేదు. మన దేశంలో ప్రభుత్వ వ్యవస్థ ఐదు అంచెలుగా ఉంది. ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయకపోతే అభివృద్ధి జరగదు. ఎంపీటీసీలు గ్రామాలకు మండలానికి మధ్య సమన్వయకర్తగా ఉండాలి. జడ్పీటీసీలు మండలానికి, జిల్లా పరిషత్‌కు మధ్య సమన్వయకర్తగా ఉండాలి. ఐదంచెల వ్యవస్థలో ఎవరి పాత్ర ఏంటని తెలుసుకోనంత కాలం.. ప్రజాప్రతినిధులైనా, వ్యవస్థ అయినా ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల్లోగెలవాలనే ఆరాటంతో అనేక హామీలు ఇస్తాం. ఆ హామీలను నెరవేర్చాల్సిన అవసరం ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. పంచాయతీ సెక్రటరీ పోస్టు ఖాళీ అయితే తక్షణమే భర్తీ చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అధికారులు రాష్ట్రంలో పని చేస్తున్నారు. తెలంగాణలో గ్రామాలు ఎలా ఉన్నాయి. వారి సొంత రాష్ట్రాల్లో మిగతా... 2లో



### శ్రీరామచంద్రస్వామికి

## వైభవంగా పట్టాభిషేకం

- పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ దంపతు
- మంత్రి సత్యవతి తదితరుల హాజరు
- భక్తుల రాకతో కిక్కిరిసిన భద్రాచలం మిథిలా స్టేడియం



భద్రాచలం, మార్చి 31 (ప్రజామంటలు): భద్రాద్రిలో శ్రీరామచంద్ర స్వామికి పట్టాభిషేకం వైభవంగా సాగింది. శ్రీరామచంద్రుడి పట్టాభిషేకానికి దేశంలోని 12 నదుల నుంచి తీసుకొచ్చిన జలాలతో రుత్విక్కులు అభిషేకం నిర్వహించారు. గవర్నర్ తమిళి సై దంపతులు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మంత్రి సత్యవతి రాథోడ్ కూడా హాజారయ్యారు. పట్టాభిషేకం తర్వాత గవర్నర్ పర్నశాలను సందర్శించారు. సీతారాముల పట్టాభిషేక మహోత్సవానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వామి వారి పట్టాభిషేకానికి భక్తులు తరలిరావడంతో భక్తజన సంద్రోహంగా మారింది. పోలీసు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది సీతారాముల కల్యాణం మరుసటి రోజు పట్టాభిషేకం జరుగుతోంది. ఈ పట్టాభిషేకాన్ని పూర్వం 60 ఏళ్లకోసారి జరిపేవారు. కాలక్రమేనా భక్తుల సౌకర్యార్థం పట్టాభిషేకంలో మార్పులు చేసి 12 ఏళ్లకోసారి నిర్వహిస్తున్నారు. భద్రాచలంలో సీతారాముల వారి తిరుకల్యాణ మిగతా... 2లో

## దోపిడీదారులు, దొంగలకు అడ్డగా టిపిపిఎస్సీ

- లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్‌ను పణంగా పెట్టారు
- విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నా చీమకుట్టినట్లు లేదు
- పూర్తిస్థాయి విచారణ జరపాలని ఇడిని కోరిన కాంగ్రెస్
- కెటిఆర్‌కు సమాచారం ఎక్కడి నుంచి వస్తోందన్న రేవంత్



హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): టిఎస్ పిఎస్సీ దొంగలు, దోపిడీ దారులకు అడ్డాగా మారిందని, అనర్హులను సభ్యులుగా నియమించారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. అడ్డంగా దోచుకుని విద్యార్థుల భవిష్యత్ దెబ్బతీసారని అన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై కాంగ్రెస్ బృందం ఈడీకి ఫిర్యాదు చేశారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ ఘటనపై ప్రభుత్వం కోర్టులో విచారణ ఎదుర్కుంటోం దన్నారు. పరీక్ష మిగతా... 2లో

## పేపర్ లీకేజీలో బోర్డు సభ్యులకు నోటీసులు

- బండి లింగారెడ్డిని విచారించనున్న సిట్

హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): పేపర్ లీకేజీ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటివరకు నిందితులను అధికారలు పూర్తి




స్థాయిలో విచారించలేదు. అంతేకాదు బోర్డు అధికారులను కూడా ఇప్పటి వరకూ సిట్ విచారించలేదు. ఈ నేపథ్యంలో బోర్డు మెంబర్లను విచారించాలని సిట్ నిర్ణయించింది. బోర్డులో ఔట్ సోర్సింగ్ నియామకాలపై దృష్టి సారించారు సిట్ అధికారులు. ఈ క్రమంలో శుక్రవారం బోర్డు సెక్రెటరీ, సభ్యులకు సిట్ నోటీసులు జారీ చేసింది. మరోవైపు బోర్డు సభ్యుడు లింగారెడ్డికి నోటీసులు జారీచేశారు. ఔట్ సోర్సింగ్ మిగతా... 2లో




### సిట్ డేటా కోర్టుకు మాత్రమే

## సమర్పిస్తాం

- డేటాను మేం ఎవరికీ ఇవ్వలేదు
- కమిషన్ సెక్రటరీకి కూడా నోటీసులు ఇచ్చాం
- రేవంత్ ఆరోపణలపై వివరణ ఇచ్చిన సిట్

హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): తాము ఎవరికి డేటా ఇవ్వలేదని కోర్టుకు మాత్రమే నివేదికను ఇస్తామని సిట్ అధికారలు వెల్లడించారు. మరోవైపు కమిషన్ సెక్రటరీ అనితా రామచంద్రన్‌కు సిట్ నోటీసులు ఇచ్చింది. చీఫ్ రేవంత్ రెడ్డి సిట్‌పై చేసిన ఆరోపణలకు అధికారలు స్పదించారు. ఇప్పటి వరకు 100 కంటే ఎక్కువ అభ్యర్థుల విచారణ పూర్తి చేశామని.. మిగతా... 2లో

## ఆప్ నేత సిసోడియాకు చుక్కెదురు

- బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ



న్యూఢిల్లీ,మార్చి31(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆప్ పార్టీ కీలక నేత మనీష్ సిసోడియాకు చుక్కెదురుయ్యింది. తీహార్ జైల్లో ఉన్న సిసోడియా బెయిల్ పిటీషన్‌ను రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. తనపై విచారణ పూర్తయ్యిందని.. మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆయన పిటీషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం కోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా బెయిల్ ఇచ్చేందుకు అభ్యంతరం వ్యక్తం చేసింది సీబీఐ. ఢిల్లీ లిక్కర్ స్కాంలో విచారణ ఇంకా పూర్తి కాలేదని.. ఈడీ కూడా దర్యాప్తు చేస్తుందని.. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మిగతా... 2లో

### ఉట్టికి ఎగరలేనమ్మ

## ఆకాశానికి ఎగిరినట్లు

- కెసిఆర్ తీరుపై మండిపడ్డ జెపి నడ్డా
- మోడీని బ్రోకర్ అన్న కెటిఆర్‌ను ఉరికించి కొడతారు
- తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అన్న బండి



న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి 31 (ప్రజామంటలు): ఉట్టికి ఎగరలేనమ్మ.. ఆకాశానికి ఎగిరినట్లుగా సిఎం కెసిఆర్ వ్యవహార శైలి ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మిగతా... 2లో

### ప్రజానాడి




### అద్భుత ఫలితాలు ఇస్తున్న

## స్త్రీనిధి సమాఖ్య

- ఇతర రాష్ట్రాలు మనలను అనుసరిస్తున్నాయి
- పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్



హైదరాబాద్, మార్చి 31 (ప్రజామంటలు): తెలంగాణలో స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య అద్భుతంగా పనిచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య పదవ సర్వసభ్య సమావేశం హైదరాబాదులోని శిల్పా రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 1. 59 లక్షల సంఘాలలోని 5.30 లక్షల సంఘ సభ్యులు స్త్రీ నిధి నుంచి రుణాలు పొందారని తెలిపారు.

స్త్రీ నిధి రుణాల నిలువ ప్రస్తుతం రూ.5,355 కోట్లని, రుణాల నిలువలో 28.20 శాతం వృద్ధి సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.రాజస్థాన్ లాంటి రాష్ట్రాలు మన స్త్రీ నిధిని మిగతా... 2లో



### పేపర్ లీకేజీ...

## దోషులను పట్టుకోండి

- పోలీసులతో అడ్డుకోవడం కాదు
- నిరంకుశంగా పోలీసులతో ధర్నలు అడ్డుకోలేరు
- ఉద్రిక్తంగా మారిన షర్మిల టిఎస్‌పిఎస్‌సి ముట్టడి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వైఎస్ షర్మిల

హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు):భారీగా పోలీసులను పెట్టి తనను అడ్డుకునే బదులు..టిపిఎస్సీ పేపర్ల లీకేజీ జరక్కుండా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. తనను అడ్డుకోవడంలో ఉన్న శ్రద్ధ పరీక్షా పత్రాల లీకేజీ అరికట్టడంలో లేకుండా పోయింద న్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ ఘటనపై వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శుక్రవారం టీఎస్పీఎస్సీ ముట్టడికి మిగతా... 2లో

# పేపర్ లీకేజీ...దోషులను పట్టుకోండి

**మొదటిపేజీ తరువాయి..**

పిలుపునిచ్చారు. తన పార్టీ కార్యకర్తలతో కలిసి టీఎస్పీఎస్సీ ముట్టడికి యత్నించిన షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. టీఎస్పీఎస్సీ ఆఫీసుకు అరకిలోమీటర్ ముందే షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. దాంతో షర్మిల తన కార్యకర్తలతో అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వైఎస్ఆర్ టీపీ కార్యకర్తలంతా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేయడంతో టీఎస్పీఎస్సీ ఆఫీసు దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం షర్మిలను అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్ కు తరలించారు. పేపర్ లీక్ ఘటనపై మాట్లాడిన షర్మిల.. తనేమీ క్రిమినల్ కాదని, అయినా, పోలీసులు తనకు లుక్ అవుట్ నోటీసులు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేశంలో ధర్నాలు చేసుకోవడానికి కూడా స్వేచ్ఛ లేదని మండిపడ్డారు. ధర్నాలంటే.. పోలీసులు ముందే హౌజ్ అరెస్టు చేస్తున్నారని, అందుకే తను నిన్న రాత్రే ఇంటినుంచి బయటికి వచ్చినట్లు పేర్కొన్నారు. తప్పు చేయకపోయినా హోటల్ రూమ్స్‌లో తల దాచుకోవాల్సిన పరిస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వైఎస్సార్టీపీ అధినేత్ర వైఎస్ షర్మిల టీఎస్పీఎస్సీ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్‌ను నిరసిస్తూ శుక్రవారం ఉదయం టీఎస్పీఎస్సీ కార్యాలయ ముట్టడికి షర్మిల యత్నించారు. కార్యాలయం ముందు షర్మిల రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని షర్మిలను అరెస్ట్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసును సీబీఐకు అప్పగిస్తూ.. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైఎస్ షర్మిల చేపట్టిన టీఎస్పీఎస్సీ కార్యాలయ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. టీఎస్పీఎస్సీ కార్యాలయానికి కార్యకర్తలతో చేరుకున్న షర్మిలను




పోలీసులు అడ్డుకున్నారు. దీంతో షర్మిల రోడ్డుపై బైఠాయించి ఆందోళన తెలిపారు. శాంతియుతంగా నిరసన తెలిపేం దుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను షర్మిల కోరారు. అయితే అందుకు పోలీసులు నిరాకరించారు. టీఎస్పీఎస్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు సరికాదని, ఈ వ్యవహారాన్ని మంత్రి కేటీఆర్ కేవలం ఇద్దరికి మాత్రమే ముడిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని షర్మిల మండిపడ్డారు. 2017 నుంచి పేపర్ లీకేజ్ జరుగుతున్న వార్తలు వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్.. ఈ కేసులో స్పష్టమైన ఆధారాలు సేకరించడంలో విఫలమవుతోందని విమర్శించారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపైనా కేసులు పెడుతున్నారని షర్మిల మండిపడ్డారు. గతంలో అనేకమార్లు టీఎస్పీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించగా షర్మిలను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నేరుగా టీఎస్పీఎస్సీ కార్యాలయ ముట్టడికి యత్నించారు. టీఎస్పీఎస్సీ లీకేజీ వ్యవహారాన్ని కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, వైఎస్సార్టీపీ చాలా సీరియస్‌గా తీసుకుంది. ఒక్కో పార్టీ ఒక్కోరంగా నిరసనలు తెలియజేస్తున్నారు. దీనిలో భాగంగా టీఎస్పీఎస్సీ కార్యాలయ ముట్టడికి వైఎస్సార్టీపీ పిలుపునిచ్చింది. ఇటీవల టీఎస్పీఎస్సీ చైర్మన్‌కు మెమొరాండం ఇవ్వాలని షర్మిల భావించినప్పటికీ పోలీసులు అనుమతి నిరాకరించారు. రెండు స్లార్లు షర్మిలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. తాజాగా మూడోసారి పోలీసులకు తెలియజకుండా టీఎస్పీఎస్సీ కార్యాలయానికి చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నాంపల్లి పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. షర్మిల ఆందోళనతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దాదాపు అరగంట పాటు వాహనాలు నిలిచిపోయాయి.

## అద్భుత ఫలితాలు ఇస్తున్న స్త్రీనిధి సమాఖ్య

**మొదటిపేజీ తరువాయి..**

అమలు చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రూ. 750 కోట్లు వడ్డీ లేని రుణాలను విడుదల చేసిందని పేర్కొన్నారు. మహిళలు సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ప్రాధాన్యం ఇవ్వాలని, దీంతో ఖర్చులు తగ్గుతాయని వెల్లడించారు. అంతేకాకుండా చిన్న చిన్న వ్యాపారాలు చేయాలన్నారు.మండల సమాఖ్య కాలపరిమితి మూడు సంవత్సరములకు పెంచాలని అధికారులకు సూచించారు. సభ్యులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. స్త్రీ నిధి కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన పలువురు అధికారులు, ఉద్యోగులకు మంత్రి అవార్డులు ప్రదానం చేశారు.ఈ సమావేశంలో పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో సందీప్ కుమార్ సుల్తానియా, మున్సిపల్ డైరెక్టర్ సత్యనారాయణ, స్త్రీ నిధి రాష్ట్ర అధ్యక్షురాలు ఇందిరా, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, ఏపీ మాస్ అధ్యక్షులు సీఎస్ రెడ్డి, స్త్రీ నిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, స్త్రీ నిధి ఉపాధ్యక్షులు రాఘవ దేవి, కోశాధికారి సరస్వతి, మేనేజింగ్ కమిటీ సభ్యులు, డీఆర్డీవోలు, మహిళా సమాఖ్యల ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజీలో బోర్డు సభ్యులకు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి..**

ఉద్యోగుల నియామకంపై మెంబర్లను విచారించనుంది. ఈ విచారణలో ఆరుగురు బోర్డు సభ్యుల స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారు సిట్ అధికారులు, బోర్డు సభ్యులు సుమిత్రా ఆనంద్ తనోబా, కరమ రవిందర్ రెడ్డి, ఆర్ సత్యనారయణ, రమావత్ ధన్ సింగ్, బండి లింగారెడ్డి, కోట్ల అరుణ కుమారిలను సిట్ విచారించనుంది. మరో వైపు పేపర్ లీక్ కేసులో సిట్ ముగ్గురు నిందితులను శమీమ్, సురేష్, రమేష్‌లను మూడోరోజు విచారిస్తోంది. మార్చి 30న ఈ ముగ్గురు నిందితుల ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించారు సిట్ అధికారులు. ఎల్బీనగర్, ఉప్పల్, సైదాబాద్‌లో నిందితులను తీసుకెళ్లి విచారించారు. గ్రూప్ 1కి సంబంధించిన మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు.

## సిట్ డేటా కోర్టుకు మాత్రమే సమర్పిస్తాం

**మొదటిపేజీ తరువాయి..**

పేపర్ లీకేజీ కేసులో బోర్డు సభ్యులకు నోటీసులు ఇచ్చామని సిట్ అధికారులు తెలిపారు. బోర్డు ఛైర్మెన్, సెక్రెటరీ వాగ్మూలం రికార్డ్ చేస్తామన్నారు.ఇప్పటికే లింగా రెడ్డికి నోటీస్ జారీ చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. లింగా రెడ్డి పీఏ రమేష్ ను అరెస్ట్ చేశామని సిట్ అధికారులు చెప్పారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పని చేసిన రమేష్ ఇచ్చిన వాగ్మూలంతో లింగారెడ్డికి నోటీసులు పంపినట్లు సిట్ అధికారులు పేర్కొన్నారు. పేపర్ లీకేజీ అంశం లింగా రెడ్డికి తెలుసా.. అనే కోణంలో అరా తీస్తున్నమని అధికారులు చెప్పారు. ఈ కేసులో 14 లక్షల లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని.. అందులో నాలుగు లక్షలు సీజ్ చేశామని సిట్ అధికారులు వివరించారు. పేపర్ లీక్ కేసులో నిందితులకు కేటీఆర్ కు సంబంధమేంటని.. అసలు కేటీఆర్ కు ఎగ్జామ్ డేటా ఎలా వచ్చిందని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. అధికారులు కాకుండా కేటీఆర్ కు డేటా ఎవరిచ్చారో ఈడీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు రేవంత్. పేపర్ లీక్ కేసులో కావాల్సిన వాళ్లను కాపాడేందుకే సిట్ ఏర్పాటు చేశారని రేవంత్ ఆరోపించారు. గతంలో ఇలాగే సిట్ ఏర్పాటు చేసిన కేసులన్నీ తప్పుదోవపట్టించారని విమర్శించారు. ప్రభుత్వం ఇరుకున పడ్డప్పుడల్లా సిట్ ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.పేపర్ లీక్ కేసులో ఏ1గా శంకర్ లక్ష్మిని చేర్చాలని డిమాండ్ చేశారు. శంకర్ లక్ష్మికి తెలియకుండా ఏం జరగదన్నారు. ఆర్థిక పరమైన నేరారోపణలున్నప్పుడు కేసును ఈడీతో విచారణ జరిపించాలన్నారు రేవంత్. పేపర్ లీక్ కేసుపై ఢిల్లీలో సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇప్పటి వరకు సిట్ సీజ్ చేసిన వాటిని ఈడీ తీసుకోవాలన్నారు.

## శ్రీరామచంద్రస్వామికి వైభవంగా పట్టాభిషేకం


**మొదటిపేజీ తరువాయి..**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీరామ పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం జరుగుతున్నది. మిథిలా స్టేడియంలో పట్టాభిషేక కార్యక్రమాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. భక్తులు భారీగా తరలిరావడంతో మిథిలా ప్రాంగణందనిండిపో యింది. భక్తులకు ఎలాంటి ఇంబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా, రామచంద్రుడికి మినహా మరే ఇతర దైవ స్వరూపానికీ పట్టాభిషేక వేడుక నిర్వహించరు. ప్రతి పుష్కరానికి అంటే పన్నెండేండ్లకొకసారి శ్రీరామ సామ్రాజ్య పుష్కర పట్టాభిషేకాన్ని, 60 ఏండ్లకొక సారి ప్రభవ నామ సంవత్సరంలో శ్రీరామ మహా సామ్రాజ్య వైభవ పట్టాభిషేకాన్ని నిర్వహిస్తారు. 1999లో శ్రీరామునికి ప్రథమ పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకాన్ని, 2011లో రెండో పుష్కర పట్టాభిషే కాన్ని నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్నది మూడోది.

## ప్రాణాలు తీసిన మస్కిటో కాయిల్స్

### ఆరుగురిని పొట్టన పెట్టుకున్న పొగ

**న్యూఢిల్లీ,మార్చి31(ప్రజామంటలు):** మస్కిటో కాయిల్ దోమలను చంపుతుందో లేదో కానీ.. ఆరుగురి మాత్రం చంపేసింది.. ఇది జరిగింది ఎక్కడో కాదు.. దేశ రాజధాని ఢిల్లీలో.. మస్కిటో కాయిల్ వల్ల ఆరుగురు చనిపోవడం అనేది ఇప్పుడు పెద్ద చర్చనీయాంశం అయ్యింది. పోలీసుల ప్రాథమిక విచారణ తర్వాత వెల్లడించిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని శాస్త్రి



పార్క్ ప్రాంతంలో ఓ ఇంట్లో ఆరుగురు వ్యక్తులు నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం వాళ్లు బయటకు రాలేదు.. దీనికితోడు ఇంట్లో నుంచి పొగ వస్తుండటంతో స్థానికులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. వాళ్లు ఇంటి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా.. ఆరుగురు వ్యక్తులు చనిపోయి ఉన్నారు. గది మొత్తాన్ని పరిశీలించగా.. మస్కిటో కాయిల్ వల్ల చనిపోయినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. రాత్రి సమయంలో ఇంటి తలుపులు, కిటికీలు అన్ని మూసివేసి.. మస్కిటో కాయిల్స్ వెలిగించారు. దీంతో గదిలోని ఆక్సిజన్ మొత్తం కార్బన్ డయాక్సిడ్ గా మారిపోయి.. ఊపిరిఆడక.. నిద్రలోని చనిపోయినట్లు చెబుతున్నారు పోలీసులు. ఇంట్లోకి దోమలు రాకుండా అన్ని తలుపులు, కిటికీలు మూసివేసి.. మస్కిటో కాయిల్స్ వెలిగించటం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు. మృతి చెందిన వారి వివరాలు ఏంటీ.. ఎక్కడి వారు అనే విషయాలపై దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆరుగురి మరణం వెనక ఎలాంటి కుట్రలు లేవని.. హత్యలు కాదని వెల్లడించారు. పూర్తి దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు వివరించారు.

## ఆప్ నేత సిసోడియాకు చుక్కెదురు

**మొదటిపేజీ తరువాయి..**

విచారణకు ఇంకా సమయం పడుతుందని సీబీఐ స్పష్టం చేసింది. ఢిల్లీ స్కాంలో కేసులో విచారణ పూర్తి కాకుండా బెయిల్ ఇచ్చినట్లయితే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో వాదనలు వినిపించింది సీబీఐ. కీలక పాత్రధారిగా సిసోడియా ఉన్నారని.. ఈ లావాదేవీల్లో విచారించాల్సిన వారు ఇంకా ఉన్నారని.. ఇలాంటి సమయంలో బెయిల్ ఇవ్వొద్దని కోర్టుకు స్పష్టం చేసింది సీబీఐ. ఇదే సమయంలో సిసోడియా తరపు లాయర్లు కూడా వాదనలు వినిపించారు. ఇప్పటికే సీబీఐ, ఈడీలు.. లిక్కర్ స్కాంలో కస్టడీలోకి తీసుకుని విచారించాయని.. కొత్తగా రాబట్టాల్సిన అంశాలు ఏమీ లేవని.. బెయిల్ మంజూరు చేయాలని కోరారు. సీబీఐ, ఈడీలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని.. ఎప్పుడు పిలిచినా హాజరవుతారని.. విచారణకు పూర్తిగా సహకరిస్తారని కోర్టుకు తెలిపారు సిసోడియా తరపు లాయర్లు. సిసోడియా బెయిల్ పిటీషన్ పై రెండు వర్గాల వాదనలు విన్న రౌన్ అవెన్యూ కోర్టు.. బెయిల్ పిటీషన్ ను తిరస్కరించింది. విచారణను ఏప్రిల్ 5వ తేదీకి విచారణ వాయిదా వేసింది కోర్టు. అప్పటి వరకు కస్టడీ పొడిగించింది. దీనిపై సిసోడియా ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఆలోచన చేస్తున్నారు. 2021-22 ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలు విషయంలో అవినీతికి ఆరోపణలపై సిసోడియాను ఇంతవరకూ ఏడు రోజుల పాటు సీబీఐ ప్రశ్నించింది. ఫిబ్రవరి 26న అరెస్టు చేసింది. దీంతో తీహార్ జైలుకు వెళ్లిన ఆయనను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరైట్ మార్చి 9న అరెస్టు చేసింది. కాగా, సిసోడియా జ్యుడిషియల్ కస్టడీని ఏప్రిల్ 5వ తేదీ వరకూ ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు పొడిగించింది.

సిసోడియా బెయిల్ అభ్యర్థనను సీబీఐ తిరస్కరిస్తూ వస్తోంది. ఆయనకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం ఉందని, ఈ కేసులో ఆయన తరచూ ఫోన్లు మార్చారని, అదేమీ అమాయకత్వం కాదని తెలిపింది. ఛార్జిషీటు దాఖలు చేయడానికి తమకు 60 రోజుల సమయం ఉందని, అప్పటివరకూ బెయిల్ ఇవ్వవద్దని గత విచారణలో కోర్టుకు సీబీఐ విన్నవించింది.

## ఉట్టికి ఎగరలేనమ్మ ఆకాశానికి ఎగిరినట్లు

**మొదటిపేజీ తరువాయి..**

విమర్శించారు. తెలంగాణలో పాలన చేతగాని కెసిఆర్ దేశాన్ని ఏలుతానంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. లిక్కర్ స్కామ్‌తో కవిత తెలంగాణ పరువు తీసిందని అన్నారు.



దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బీజేపీ కార్యాలయాలు నిర్మిస్తున్నామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బీజేపీ పార్టీ కార్యాలయాలను వర్చువల్‌గా నడ్డ ప్రాంభించారు. రాష్ట్రంలో 108 కార్యాలయాల నిర్మాణం జరుగుతోందని నడ్డా అన్నారు.రాష్ట్రాల్లో సంస్థాగతంగా పార్టీని విస్తరింపజేస్తున్నామని చెప్పారు. దేశంలో ఇప్పటివరకు 500 బీజేపీ కార్యాలయాలు నిర్మించామని తెలిపారు. ఇవి కార్యాలయాలు కాదు.. సంస్కార్ కేంద్రాలని నడ్డా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు జిల్లా కార్యాలయాలను ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నుంచి బండి సంజయ్, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడుతూ మోడీని తిడుతున్న కెటిఆర్‌ను ప్రజలు ఉరికించి కొడతారని అన్నారు. మోడీని బ్రోకర్ అంటున్న కెటిఆర్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. ప్రధాని మోడీని తిడుతూ కల్వకుంట్ల కుటుంబం టైంపాస్ పాలిటిక్స్ చేస్తోందని అన్నారు. మోడీని బ్రోకర్ అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ బ్రోకర్..కేసీఆర్ పాస్ పోర్టు బ్రోకర్ అని మండిపడ్డారు. టీఎస్పీఎస్సీలో పేపర్ లీకై 30 లక్షల మంది భవిష్యత్ నాశనం అయితే..కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి..సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ట్విట్టర్ టిల్లు కేటీఆర్, లిక్కర్ క్వీన్ కవిత, హ్యాపీ రావు సంతోష్, అగ్గిపెట్టె రావు హరీష్ రావులే తెలంగాణను ఏలుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. కల్వకుంట్ల కుటుంబాన్ని ప్రజలు అడ్డుకుంటున్నారని చెప్పారు. తెలంగాణలో ఏ ఉప ఎన్నిక జరిగినా బీజేపీ గెలుస్తుందని...తెలంగాణలో ఖచ్చితంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత శక్తివంతమైన పార్టీగా బీజేపీ అవతరించిందని చెప్పారు. కొన్ని అనివార్య కారణాల వల్ల జేపీ నడ్డా తెలంగాణ పర్యటనకు రాలేదని వెల్లడించారు.

## దోపిడీదారులు, దొంగలకు అడ్డగా టిపిపిఎస్సీ

**మొదటిపేజీ తరువాయి..**

పత్రాలను అమ్ముకుంటుంటే ప్రభుత్వం మొద్దు నిద్రపోతోందని. ప్రభుత్వ పెద్దలను అమర వీరుల స్తూపం వద్ద ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 2వేల మంది విద్యార్థులు మరణించారన్నారు. విద్యార్థులు చనిపోతున్న కల్వకుంట్ల కుటుంబానికి చీమ కుట్టినట్లు కూడా లేదని,



ఆధారాలు బయట పెడితే తిరిగి మామీదే కేసులు పెడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. శంకర్ లక్ష్మి నుంచి నేరం మొదలైతే ఆమెను సాక్షిగా పెట్టారని.. ప్రభుత్వ పెద్దలకు సంబంధాలు ఉన్నాయని.. దాన్ని కప్పి పెట్టడానికే సిట్‌ను నియమించారని విమర్శించారు. కావల్సిన వారిని కాపాడి దిగువ స్థాయి ఉద్యోగులను బలి పశువులు చేస్తున్నారన్నారు. ఈ కేసులో కోట్ల రూపాయల లావాదేవీలు నగదు రూపంలో జరిగాయని, ఇందులో విదేశాల్లో ఉన్నవారితో హవాలా రూపంలో నగదు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ కొద్దిమందిని విచారించి కొందరిని వదిలేస్తోందని, అందరినీ విచారించాలని ఈడీకి ఫిర్యాదు చేశామన్నారు. ఎవరెవరికి ఎన్ని మార్కులు వచ్చాయో మంత్రి కేటీఆర్ చెప్పారని.. రహస్య సమాచారం ఆయనకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. అధికారులు ఇవ్వలేదనీ చెబుతున్నారు.. మరి దొంగలు ఇచ్చారా? ఆ దొంగలకు కేటీఆర్‌కు సంబంధం ఏంటి? అని నిలదీశారు. విచారణను మంత్రి కేటీఆర్ నియంత్రిస్తున్నారని, మంత్రి చెప్పిందే సిట్ అధికారులు చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దీనిపై విచారణ జరపాలని ఈడీని కోరామన్నారు. అసలు మంత్రి కేటీఆర్‌కు పరువు ఉందా? అని ప్రశ్నించారు. దమ్ముంటే కేసును సిబిఐ, ఈడీకి సిఫారసు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రశ్నిస్తారని జయలలిత, సుబ్రమణ్య స్వామి కేసులో కోర్టు చెప్పిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. దీనిపై పోరు ఉధృతం చేయాలని టీపీసీసీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇడికి ఫిర్యాదు చేశారు. పేపర్ లీకేజీ పై దర్యాప్తు చేయాలని కోరారు. ఈ క్రమంలోనే శనివారం ఏసీబీకి, సీబీఐకి సైతం రేవంత్ ఫిర్యాదు చేయనున్నారు. అలాగే ఏప్రిల్ 3న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. దీనికి ముందు రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటక ఎన్నికల్లో ప్రచారం చేస్తానన్నారు. బెంగళూరుతో పాటు తెలుగు వారుండే ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం నిర్వహిస్తానని వెల్లడించారు. ఏప్రిల్ 20 నుంచి మే 10 వ తేదీ వరకు తాను కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొంటానని రేవంత్ స్పష్టం చేశారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్

**మొదటిపేజీ తరువాయి..**

2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.3,17,000కు ఎగబాకింది. తొమ్మిదేండ్లలోనే అత్యధికంగా 155 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. కేంద్ర ప్రభుత్వం చేయూత ఇవ్వనప్పటికీ, ఆర్థికంగా అవస్థలు పెడుతున్నప్పటికీ తెలంగాణ మాత్రం ప్రగతిపథం వైపు దూసుకెళుతున్నది. అంటూ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. కేటీఆర్ ట్వీట్‌కు అనూహ్య స్పందన లభించింది. ఇది తెలంగాణ సాధించిన ఘనత.. సీఎం కేసీఆర్ పనితీరుకు, నిబద్ధతకు నిదర్శనం? జయహో కేసీఆర్, జయహో బీఆర్ఎస్.. ఇలా అనేక మంది ట్విట్టర్‌లో తమ అభిప్రాయాలను తెలియజేశారు.

## సమర్థ నాయకత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**మొదటిపేజీ తరువాయి..**

గ్రామాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకోండి. మాటలు మాట్లాడితే సరిపోదు. ప్రజల వద్దకు పాలన తీసుకుపోవాలనే సంకల్పం ఉండాలి. రాష్ట్ర ఏర్పాటుతోనే వికేంద్రీకరణ ఆగలేదు. అంతటితో ఆగకుండా 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చుకున్నాం. 142 మున్సిపాలిటీలు ఉన్నాయి. 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. దీంతో సూక్ష్మంగా పని చేసేందుకు వీలు కలిగింది. వికేంద్రీకరణ వల్ల వేగంగా పనులు జరుగుతాయి.



ఇప్పటి వరకు 79 జాతీయ అవార్డులు గెలుచుకున్నాం. గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దాయకార్ రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

### అధికారులను అప్రమత్తం చేసిన కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,మార్చి31(ప్రజామంటలు):** దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతూ ఉన్నాయి. ఒకటీ అరా కాకుండా.. వేల సంఖ్యలో రోజువారీ కేసులు నమోదు కావటం కలకలం రేపుతోంది. బుధవారం 3 వేల పాజిటివ్ కేసులు నమోదు కాగా.. గురువారం తేదీ కూడా అదే స్థాయిలో 3 వేల 100 కొత్త కేసులు నమోదు కావటంతో భయాందోళనలకు దారి తీస్తోంది. గడిచిన 24 గంటల్లో.. అనగా మార్చి 30వ తేదీన ఒక వెయ్యి 390 మంది కోలుకున్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది. మార్చి నాలుగో వారం ప్రారంభంలో 2 వేలుగా ఉన్న సంఖ్య.. చివరి నాటికి 3 వేలకు చేరటంతో వైద్య శాఖ




అప్రమత్తం అయ్యింది. పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గకపోగా.. క్రమంగా పెరుగుతుండటంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తుంది. రాష్ట్రాల వారీగా.. ప్రాంతాల వారీగా తీసుకుంటే ఢిల్లీలో అత్యధికంగా 295 కేసులు నమోదయ్యాయి. కరోనాతో ఇద్దరు చనిపోయారు. ఢిల్లీ నాలుగు రోజులుగా ప్రతి రోజూ 250 కేసులకు తగ్గకుండా నమోదు అవుతుండటంతో సీఎం కేజ్రీవాల్ సైతం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి.. ఢిల్లీ కరోనా కేసుల పెరుగుదలపై సమీక్షించారు. వైద్య శాఖ అప్రమత్తంగా ఉండాలని.. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆస్పత్రుల్లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు కేజ్రీవాల్. ఢిల్లీలో పెరుగుతున్న కరోనా కేసులతో.. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు అలర్ట్ ఇచ్చింది. ముఖ్యంగా వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించింది అక్కడ ప్రభుత్వం. దేశంలో క్రమంగా పెరుగుతున్న కరోనా కేసులతో జనంలోనూ ఆందోళన నెలకొంది. ఏంటి బాస్.. మళ్లీ కరోనా వస్తుందా ఏంటీ అనే చర్చ జరుగుతుంది.

## మోడీ విద్యార్హత ఎందుకని ప్రశ్న

### అరవింద్ కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు షాక్

**న్యూఢిల్లీ,మార్చి31(ప్రజామంటలు):** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు గుజరాత్ హైకోర్టు షాకిచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్హతలకు సంబంధించి డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ సర్టిఫికెట్లను బయటకు చూపించాల్సిన అవసరం లేదని గుజరాత్ హైకోర్టు స్పష్టం చేసింది. ప్రధాని విద్యార్హతల వివరాలు అడుగుతూ కోర్టును ఆశ్రయించిన అరవింద్ కేజ్రీవాల్ కు రూ.25 వేల జరిమానా విధించింది. ప్రధాన మంత్రి కార్యాలయం అలాంటి వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని హైకోర్టు పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్హతల వివరాలను చెప్పాలంటూ ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ గుజరాత్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు కేజ్రీవాల్ పై అసహనం వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి కార్యాలయం ప్రధాని మోడీ విద్యార్హత వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని కోర్టు తేల్చి చెప్పింది. గుజరాత్, ఢిల్లీ యూనివర్సిటీల పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ద్వారా మోడీ విద్యార్హతల వివరాలు తెలపాలన్న కేజ్రీవాల్ పిటిషన్‌ను కొట్టి వేస్తూ ఈ తీర్పుచెప్పింది. కేజ్రీవాల్ కు గుజరాత్ హైకోర్టు మొట్టికాయలు వేసింది. అసలు ఇది అనవసరం అని కొట్టిపారేసింది. ఈ పిటిషన్ వేసిన అరవింద్ కేజ్రీవాల్‌కు రూ.25 వేల జరిమానా విధించింది. ఈ జరిమానాను గుజరాత్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీలో డిపాజిట్ చేయాలని ఆదేశించింది. నిజానికి 2016లోనే సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్..గుజరాత్ యూనివర్సిటీకి అప్పట్లోనే పలు సూచనలు చేసింది. గుజరాత్ హైకోర్టు తీర్పుపై అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ప్రధాని మోడీ ఏం చదువుకున్నాడో తెలుసుకోవడం తప్పేలా అవుతుందంటూ చెప్పుకొచ్చారు. మోడీ విద్యార్హతలు చెప్పడానికి పీఎంవోకు ఏంటీ సమస్యా అని ప్రశ్నించారు.

# మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీసీ మహిళను నియమించాలని కలెక్టర్‌కు వినతి

**జగిత్యాల మార్చి 31 (ప్రజామంటలు):** జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ రాజీనామా చేసి 72 రోజులు కావస్తున్న నూతనంగా బీసీ మహిళను నియమించకపోవడం



నిరసిస్తూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. జగిత్యాల మున్సిపాలిటీ బీసీ మహిళకు తిరిగి చైర్పర్సన్ గా నియామకం చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, నాయకులు రమేష్, తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, శికారి గోపికృష్ణ, రాపర్తి రవి, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ ప్రారంభించిన సర్పంచ్ లోడేం రజిత రవీందర్

**చిల్పూర్ మార్చి 31 (ప్రజామంటలు):** మండలంలోని కొండాపూర్ గ్రామంలో పోచమ్మ వాడలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ఎమ్మెల్సీ నిధుల నుండి 10 లక్షల సిసి రోడ్డుకు మంజూరు కాగా సిసి రోడ్ ప్రారంభించిన సర్పంచ్ లోడేం



రజిత రవీందర్. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మారబోయిన ఐలమ్మఎల్లయ్య, ఉపసర్పంచ్ సంపత్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, వెలిశాల కనకయ్య, ఫుల్కాశి రాజయ్య, వెనిశెట్టి రాజేందర్, బూర రాజు, గాలి కనకయ్య, మోతే రాములు తదిరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రయోజనాలపై అవగాహన సదస్సు

**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** పోషన్ అభియాన్, పోషణాపక్షం సందర్భంగా మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జనగామ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ మరిగడి పాఠశాలలో విద్యార్థులకు చిరు ధాన్యాల ప్రయోజనాలపై



అవగాహన సదస్సు నిర్వహించారు. చిరు ధాన్యాలు పప్పు, పల్లి, ఉడకబెట్టిన పెసర్లు, మొక్కజొన్నలు, మొలకెత్తిన గింజలు ప్రతి రోజు వినియోగించడం వలన కార్బో హైడ్రేట్లు పుష్కలంగా లభిస్తాయని, ఆరోగ్యవంతంగా ఉండవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యాకలక్ష్మి, సుజాత, విజయ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుకుంట్ల మురళి, ఉపాధ్యాయులు స్టీఫెన్, సాంబరాజు, ఆశావర్కర్లు లత, మల్లమ్మ అంగన్ వాడీ హెల్పర్ అనసూర్య పాల్గొన్నారు.

# డెయిరీ నిర్మాణానికి భూమి పూజ అవాస్తవం

### లోక్యా తండా అధ్యక్షురాలు మురావత్ సుజాత

**వేలేరు మార్చి 31 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని లోక్యా తండాలో డెయిరీ నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఒక దిన పత్రికలో మార్చి 30 న, ప్రచురితమైన వార్త అవాస్తవమని లోక్యా తండా డెయిరీ అధ్యక్షురాలు మురావత్ సుజాత తెలిపారు. అది పూర్తిగా ఒక ప్రైవేటు వ్యక్తికి సంబంధించినదని, డెయిరీకి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు.



వివరాల్లోకి వెళితే ముల్కనూర్ మహిళ కో-ఆపరేటివ్ డెయిరీ నిర్మాణానికి భూమి పూజ సర్పంచ్ మురావత్ అనురాధ లింగం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వచ్చిన వార్త అవాస్తవమని, కొంతమంది అవగాహన రాహిత్యంతో చేసిన పొరపాటు అని అన్నారు. కార్యదర్శి అజ్మీర రేష్మి మాట్లాడుతూప్రస్తుతం ఉన్న అద్దె భవనాన్ని వేరే చోటికి తరలిస్తున్నామని, అంతే తప్ప డెయిరీ భూమి నిర్మాణానికి పూజ చేయలేదని అన్నారు. గ్రామ అధ్యక్ష కార్యదర్శుల ప్రమేయం లేకుండానే పత్రికలకు తమ పేర్లు ఇవ్వడం బాధాకరమని అన్నారు. ఇలా మరొకసారి పునరావృతం అయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జగిత్యాల టౌన్-3 పరిధిలో విద్యుత్ అంతరాయం

### ఎం.డి. రహీమ్, ఏఏఈ-ఆపరేషన్స్

**జగిత్యాల మార్చి 31 (ప్రజామంటలు):** తేదీ : 01.04.2023 శనివారం ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00 గంటల వరకు 11 కేవి లైన్ కు దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు దృష్ట్యా జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిధిలోని తులసినగర్, వాణినగర్, ఇస్లాంపుర, నిజామాబాదు రోడ్, పురాణిపేట, నటరాజ్ థియెటర్ రోడ్, గీతవిద్యాలయం, బీటీబజార్ లలో సప్లై నిలిపి వేయబడును. కావున వినియోగదారులు సహకరించగలరు.

# మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

- పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట
- బీజేపి డౌన్ డౌన్ అంటూ నినాదం
- కలెక్టరేట్ గేట్లను తోసుకొని లోపలికి దూసుకెళ్లిన నాయకులు..

**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణకు గత 28 ఏండ్లుగా మద్దతు తెలిపి, మేం అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి తొమ్మిది ఏండ్లుగా ఇచ్చిన మాటను నెరవేర్చకుండా మాదిగ జాతిని బీజేపీ దారుణంగా మోసం చేసిందని, వర్గీకరణ చేసే సంపూర్ణ మెజార్టీ ఉండి కూడా న్యాయమైన సమస్యను పరిష్కరించడంలో చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేయాలని ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత విషయంలో బిజెపి చేస్తున్న ద్రోహాన్ని నిరసిస్తూ... పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల లేసి నడిపించిన అనంతరం చౌరస్తా నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీని నిర్వహించి కలక్టరేట్ ను ముట్టడించారు. వర్గీకరణ చేయకుండా మాదిగలకు నమ్మకద్రోహం చేస్తున్న బిజెపి ఖబర్దార్.. బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ గేట్లను తోసుకొని కార్యాలయం లోపటికి దూసుకెళ్లిన ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు, నాయకులు.. వర్గీకరణ చేయకపోతే బిజెపిని రాజకీయంగా బొందపెడతామని హెచ్చరిక చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... మాదిగ ప్రజల్ని 28 ఏండ్లుగా నమ్మించి బీజేపీ దారుణంగా మోసం చేసిందని అన్నారు. ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడి, అధికారంలోకి రాగానే మాట మార్చి బీజేపీ తన మోసపూరిత వైఖరిని చాటుకుందని అన్నారు. బీజేపీ ఇప్పటికైనా పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీకి తెలంగాణలో పుట్టగతులు ఉండవని, వర్గీకరణ పై నిర్లక్ష్యం చేయకుండా కేంద్ర బిజెపి అధినాయకత్వాన్ని ఒప్పించి తక్షణమే తమ స్పష్టమైన వైఖరిని ప్రకటించి రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.. వర్గీకరణ పై తేల్చకపోతే బిజెపిని తెలంగాణలో తిరగనీయబోమని మాదిగ వాడలకు వస్తే తరిమికొడతామని హెచ్చరించారు. తెలంగాణకు పలుమార్లు పర్యటన రూపంలో వస్తున్న బిజెపి అధినాయకత్వం వర్గీకరణ పై స్పందించాలని లేనిపక్షంలో ఏప్రిల్ 3న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బిజెపి కార్యాలయాలను ముట్టడిస్తామని, అయినా స్పందించకపోతే ఏప్రిల్ 4న హైదరాబాద్ నగర ముట్టడికి సిద్ధపడతామని హెచ్చరించారు. తెలంగాణకు వస్తున్న బిజెపి అధినాయకత్వం ఇకనైనా వర్గీకరణపై స్పందించాలని, రాష్ట్ర, జిల్లా నాయకత్వం దీనిపై నివేదికలు పంపి కేంద్రాన్ని ఒప్పించాలని లేనిపక్షంలో మాదిగల ఆవేదన ఆగ్రహరూపం దాలుస్తుందని దాని ద్వారా జరిగే పరిణామాలకు కేంద్రమే, రాష్ట్ర



బిజెపి నాయకత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. వర్గీకరణ చేసేంతవరకు పోరాటాలు ఆగవని, ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ చేస్తారో? లేక మోసగాళ్లుగా చరిత్రకెక్కుతారో బిజెపి తేల్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. పి జిల్లా ఇన్ చార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా కోచార్జి జెరిపోతుల సుధాకర్, సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమశేఖర్ మాదిగ, సుంచు రాజు మాదిగ, కన్నరపు పరశురాములు మాదిగ,గద్దల కిషోర్ మాదిగ, గువ్వల రవి మాదిగ, గుర్రం శాంసన్ మాదిగ నలిమెల నాగరాజు మాదిగ, కొడిదేటి కుమార్ మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, సందేన రవీందర్ మాదిగ, స్టే ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి చాడ ఏలియా మాదిగ, మంద శీను మాదిగ, చింత ఎల్ల స్వామి మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, దర్శనాల రవి మాదిగ, కొమ్మగల్ల కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కో కన్వీనర్లు బొట్ల మహేష్ మాదిగ, ఇనుముల అనిల్ మాదిగ, మండల నేతలు రడపాక ఆదాం మాదిగ, ఆరూరి శ్రీనివాస్ మాదిగ, చింత ఆనందం ,కొంపల్లి అంబేద్కర్ మాదిగ, పాకాల కుమారస్వామి మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిరు నగేష్ హెచ్పిఎస్ నాయకులు వెంగలి నగేష్, గద్దం సోమ్రాజ్ ఎంఆర్పిఎస్ నాయకులు అల్వాల రాజు, అంతగాల్ల మధు, నవీన్, అశోక్, అల్వాల అనిల్ అల్వాల రాజేష్, బక్క వివేక్, నాయకులు పొట్టి రమేష్ మాదిగ, మూటకోరు వెంకటేష్ మాదిగ, చైతన్య మాదిగ, పొట్టి మనోజ్ మాదిగ, ప్రశాంత్ పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రీతి కేసు సి.బి.ఐ.కి అప్పగించాలి

- కలెక్టరేట్ ముందు ప్రజాసంఘాల ధర్నా

**ములుగు మార్చి 31 (ప్రజామంటలు):** ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు డాక్టర్ ప్రీతి కేసును సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ గారికి మెమొరాండం ఇవ్వనైనది. ధర్నా కార్యక్రమంలో డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ కన్వీనర్ మరియు ఎల్.హెచ్.పి.ఎస్. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ.... కాకతీయ మెడికల్ కాలేజి వరంగల్ లో పీజీ చదువుతున్న గిరిజన బిడ్డ మెడికో విద్యార్థి డాక్టర్ ప్రీతి మెడికల్ కళాశాలలోనీ ర్యాగింగ్ ను వేధింపులను ప్రతిఘటించడం వల్ల సీనియర్ విద్యార్థులు కక్షగట్టి డాక్టర్ ప్రీతిని హత్య చేసి ఉంటారని డాక్టర్ ప్రీతి తల్లిదండ్రులతో పాటు గిరిజన ప్రజా సంఘాలకు అనేక అనుమానాలు ఉన్నందున వరంగల్ పోలీసుల నుండి సిబిఐ డాక్టర్ ప్రీతి కేసును అప్పగించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రీతి చనిపోయి 40 రోజులు కావస్తున్న కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేదని ఈ కేసుని నీరుగార్చాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ర్యాగింగ్ ని నిరోధించలేని కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను మరియు హెచ్ ఓ డి ను మరియు ఎంజీఎం సూపరెండెంట్ ను ఎందుకు సస్పెండ్ చేయడం లేదో ప్రభుత్వం ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. డాక్టర్ ప్రీతి కుటుంబానికి ఐదు కోట్ల రూపాయల ఎక్స్గ్రేషియా తో పాటు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చే విధంగా జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు బానోత్ వసంత్ నాయక్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ములుగు జిల్లా ఇన్చార్జి బానోత్




ప్రవీణ్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బానోత్ సునీల్ నాయక్, అజ్మీర వెంకట్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పోదెం కృష్ణ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు జన్ను నరసయ్య, ఇరుగు పైడి, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు బోట్ల కార్తీక్, ములుగు ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షులు గుంజాల బిక్షపతి, దేవా నాయక్ లు పాల్గొన్నట్లు తెలిపిన ములుగు జిల్లా డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ.

# కంటి వెలుగు శిబిరాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం, ఖిలా షాపూర్, హైస్కూల్, స్టేషన్ ఘన్‌పూర్ మండలం, చాగల్లు రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపులను శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్ ఘనపూర్ లోని (ఏరియా హాస్పిటల్) సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి మంగళవారం జరుగుతున్న ఆరోగ్య మహిళా వైద్య శిబిరాల గురించి సంబంధిత వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతుందని ఇప్పటివరకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి అద్దాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. క్యాంపుల పరిధిలో ఉన్న వారందరికీ సమాచారం అందించి కంటి వెలుగు వైద్య పరీక్షలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో సిబ్బంది వివరాలు, ల్యాబ్ టెస్టులు, ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, మందుల పంపిణీ తదితర అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలకు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్యం అందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం మహిళా దినోత్సవం రోజు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా అనే కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఆడవారికి రక్తహీనత తదితర మహిళలకు చిన్న పిల్లలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ వైద్య పరీక్షల ద్వారా మహిళలు చిన్నపిల్లలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. వైద్య పరీక్షలలో అవసరం ఉన్నవారిని జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని అవసరం లేని వారికి వైద్య



పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు. ఈ వైద్య పరీక్షలకు హాజరయ్యే వారికోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ రాజశేఖర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# వెంకటేశ్వర దేవాలయ హుండీ లెక్కింపు

**కోరుట్ల మార్చి 31 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలోని అతి పురాతన దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ హుండీలని లెక్కించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కట్కం రాజేష్ మాట్లాడుతూ ఈ హుండీ లెక్కింపులో భాగంగా నగదు రూ. 60,304 ఆదాయం సమకూరినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శారద లింగారెడ్డి, ధర్మకర్తలు కొత్తపల్లి వెంకటేశం, సంజీవ్ చల్ల లక్ష్మీ రాజం, మేకల వెంకటస్వామి, పిట్టల వెంకటి, సిరిపురం గంగారం, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రవి కిషోర్, ఈవో విక్రం, పూజారి వెంకటరమణ పాల్గొన్నారు.

# పోషణ అభియాన్ కార్యక్రమం పౌష్టిక ఆహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి

**చిగురుమామిడి మార్చి 31( ప్రజా మంటలు):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులకు మరియు కిశోర బాలికలకు పౌష్టిక ఆహారం పట్ల చిరుధాన్యాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది మరియు గర్భవతులకు శ్రీమంతం పిల్లలకు అన్నప్రసానం చేయడం





జరిగింది. ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... పిల్లలు గాని గర్భవతులు గాని పౌష్టిక ఆహారం సమయానికి తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మరియు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టిక ఆహారాలను గర్భవతులు ఉపయోగించుకోవాలని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. 11 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలకు ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు పండ్లు బెల్లం నువ్వులు డ్రై ఫ్రూట్స్ పాలు ఎగ్స్ తీసుకున్నట్లయితే రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండి జ్ఞాపకశక్తి ఉండి బాగా చదువుకోగలరు అనంతరం గర్భవతులకు శ్రీమంతం ఏడు నెలల పిల్లలకు అన్నప్రాసనలు అక్షరాభ్యాసాలు చేపించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ, అరవింద, సర్పంచ్ అందే స్వరూప, ఎంపిటిసి అందే స్వప్న, ఎంపీటీసీ 2 కోమటిరెడ్డి చంద్రకళ, వార్డ్ సభ్యులు చింతపూల శ్యామల, చింతపూల మౌనిక, అప్పాల యశోద, బుర్రకి విజయ అంగన్వాడి టీచర్స్ లక్ష్మి, విజయ, సరస్వతి, మావురవ్వ, తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన అఖండ సాయి నామ సప్తాహం

**జగిత్యాల మార్చి 31 (ప్రజామంటలు):** గత వారం రోజులుగా శిరిడి సాయిబాబా మందిరంలో అఖండ సాయి నామ సప్తాహం ఎంతో ఆడంబరంగా జరిగింది. వారం రోజులపాటు 24 గంటలు ఏకధాటిగా అఖండ సాయి నామ భజన జరిగింది. స్త్రీలు, పురుషులు విధ





బాణీలలో సాయి నామాన్ని జపించి, అఖండ సాయి నామ జపం చేశారు. ఈరోజు ముగింపు జరిగింది. సాయిబాబా ముందు గంగాజలాలతో నింపిన ఒక వెయ్యి ఎనిమిది కలశాలను వారం రోజుల పాటు పూజలు జరిపి సాయినాధునికి అభిషేకం చేశారు. అట్టి కలశాలను భక్తులకు అందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పండితులు తిగుళ్ల విశు శర్మ, ప్రత్యేక పూజలు జరిపి అభిషేకాలు ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వేణయ్య, ఆలయ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ తీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణారావు, కంచి కిషన్, తౌటు రవిచంద్ర, గంగాధర్, రాజలింగం, తిరుపతి, మారుతి సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఆయుష్మాన్ భారత్ నమోదు

**కోరుట్ల మార్చి 31 (ప్రజామంటలు):** ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమం మున్సిపాలిటీలోని 27వ వార్డులో పటేల్ రోడ్డులోని చౌరస్తా వద్ద ప్రారంభించారు. దీనిలో వార్డుకు సంబంధించిన మహిళలు మరియు పురుషులు వచ్చి వారు తమ తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డుతో రిజిస్ట్రేషన్ నమోదు చేసుకొన్నారు. దీనిలో ఐదు లక్షల వరకు మనకు కవరేజ్ ఉంటుందని, ఆపత్కాలంలో ఏదైనా అనారోగ్యం సంభవించి నప్పుడు జిల్లా కేంద్రంలో గాని మండల కేంద్రంలో గాని రాజధాని రాష్ట్ర రాజధానిలో గాని ఏ కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లిన ఐదు లక్షల వరకు ఉచితంగా మందులు మరియు ఏదైనా శస్త్ర చికిత్సలున్న ఈ స్కీములో చేయబడతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు ఇందూరు తిరుమల వాసు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తాటికొండ శ్రీనివాస్ బింగి శేఖర్, అన్నం పరమేశ్వర్, మిట్టపల్లి శివకుమార్, మహిళలు కూడా పాల్గొన్నారు.



కొండగట్టు ఆలయ అర్చకులు, జగిత్యాల పట్టణానికి చెందిన వకులాభరణం సామ్రాట్ తండ్రి నరసింహచారి ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట ఉన్న కౌన్సిలర్ చుక్క నవీన్, రాజన్న, ప్రభు, రంజిత్, రమేష్, తదితరులు

# కర్ణాటకలో కాంగ్రెస్‌కు కలిసివచ్చేనా?

కర్నాటక ఎన్నికల నగారా మోగింది. దక్షిణాదిలో పాగా వేయలనుకుంటున్న బిజెపికి కర్నాటక ఎన్నికలు అంత సులభం కాదన్న విమర్శలు ఉన్నాయి. కర్నాటకతో పాటు రాబోయే ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాల్లోనూ జెండా పాతాలని అనుకుంటున్నారు. జగన్, కెసిఆర్‌లపై వ్యతిరేకతే బలంగా బిజెపి పావులు కదుపుతోంది. ఇకపోతే కర్నాటకలో పరిస్థితి మాత్రం అంత సులువుగా లేదని బిజెపి నేతలు కూడా ఆందోళనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికైతే అధికారంలో ఉన్నా మరో నెలరోజుల్లో జరిగే ఎన్నికల్లో ఆ పార్టీ తుడిచిపెట్టుకుని పోతుందన్న ప్రచారం సాగుతోంది. కర్నాటకలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్నా పెద్దగా లాభం లేదని ప్రజలు కూడా పెదవి విరుస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే విరూపాక్ష వ్యవహారమే తీసుకుంటే బిజెపి నేతల అవినీతి ఎంతగా వేళ్లూనుకుందో చెప్పవచ్చని అంటున్నారు. తాజాగా ఉన్న సమీకరణాలను పరిశీలిస్తే.. కాంగ్రెస్‌కు మంచి అవకాశం ఉందని అంటున్నారు. ఈ క్రమంలో ఎన్నికల నాటికి కాంగ్రెస్, జెడిఎస్ కలిసి నడిచినా ఆశ్చర్యం లేదని కూడా అంటున్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని తలపిస్తోన్న కేసీఆర్.. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాక కర్నాటక విషయంలో ఇప్పటికీ ఓ నిర్ణయం తీసుకోలేదు. అక్కడ పోటీ చేయడమా లేక...జెడిఎస్‌కు మద్దతు పలకడమా అన్నది కూడా తేల్చలేదు. లేదా కాంగ్రెస్, జెడిఎస్‌లు కలిసి పనిచేసేలా పెద్దన్న పాత్ర పోషించడంలోనూ పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అలాగే కాంగ్రెస్,జెడిఎస్‌లు విడివిడిగా పోటీ చేస్తే బిజెపి లబ్ధి పొందగలదని విశ్లేషకులు అంటున్నారు. ఈ క్రమంలో ఉమ్మడిగా పోటీ చేస్తే విజయం ఖాయమని అంటున్నారు. గత ఎన్నికల్లో ఈ పార్టీలు కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇకపోతే బిఆర్ఎస్ పార్టీని దేశ వ్యాప్తంగా విస్తరించడంపై దృష్టి పెట్టిన కెసిఆర్ కర్నాటకలో ఎలాంటి వ్యూహం అనుసరించబోతున్నారో చెప్పడం లేదు. అలాగే కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో చేయాల్సినంత కృషి చేయడం లేదని కర్నాటక తెలుగు ప్రజలు కూడా అంటున్నారు. పక్క రాష్ట్రాల్లో ఇతర పార్టీల నాయకులను కారెక్కించడం మీద పెట్టిన దృష్టి కన్నా..పార్టీలను సమీకరించి కలపడంతోనే లాభం ఉంటుందని భావిస్తున్నారు. మహారాష్ట్రలో మాత్రం పార్టీలో చేరికలపై కేసీఆర్ హడావిడి చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ రెండు చేరికల సభలు నిర్వహించారు. ఫిబ్రవరి 5న నాందేడ్‌లో, మార్చి26న కాందార్ లోహాలో సభలు పెట్టారు. అక్కడ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. బిజెపిని ఓడించేందుకు కలసికట్టుగా పనిచేసే యత్నాలను ఎవరు కూడా తెరపైకి తీసుకుని రావడం లేదు. గతంలో ఇందిర హయాం లో కాంగ్రెస్‌ను గద్దె దించేందుకు ఎన్టీఆర్ అన్ని పార్టీలను సమీకరించి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు కూడా అలాంటి వాతావరణమే ఉంది. దీనిని గుర్తించి కెసిఆర్ ప్రయత్నిస్తే ఫలితం సాధించే అవకాశం లేకపోలేదు. అలాకాదని ఎవరికి వారు పోటీ చేస్తే మళ్లీ అధికారాన్ని బిజెపి ఎగురేసుకు పోగలదని విశ్లేషకుల వాదనగా ఉంది. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆరు నెలల ముందుగానే కర్ణాటక రాష్ట్రంలో



ఎన్నికల వేడి ప్రారంభ మైంది. రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీవ్రమైంది. అభ్యర్థుల ఎంపికతో పాటు ప్రత్యర్థులను విమర్శలతో తిప్పి కొట్టేందుకు చేసే ప్రయత్నాలలో బిజీగా గడిపారు. అధికార బీజేపీతో పాటు ప్రతిపక్ష కాంగ్రెస్,జేడీఎస్ పార్టీలకు ఒకే బెంగ పట్టుకుంది. ఎన్నికలు ఒకే విడతలలో సాగితే ఎవరికి లాభం అన్న దానిపై మూడు పార్టీలు తర్జనభర్జన పడుతున్నాయి. ఈ క్రమంలో బిజెపి తనకు అనుకూలంగా ఉంటుందనే ఒకేదఫా ఎన్నికలను తీసుకుని వచ్చిందన్న ప్రచారం కూడా ఉంది. రాష్ట్రంలో గడిచిన కొన్ని దశాబ్దాల కాలంగా జరిగిన శాసనసభ ఎన్నికలు అన్నీ ఒకే విడతలో జరిగాయి. కానీ ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు నాలుగైదు విడతలకు మించి సాగడంతో రాష్ట్రంలోను మార్పు తప్పదనుకున్నారు. రాష్ట్రంలో 224 నియోజకవర్గాలు ఉన్నందున కనీసం రెండు లేదా మూడు విడతలు సాగుతాయని భావించారు. అదే జరిగితే ఏదైనా ఒక పార్టీకి అనుకూలంగా పరిస్థితి మారిపోతుందనే చర్చలు సాగాయి. ఒకానొక దశలో అధికార పార్టీకి ఎదురే ఉండదనే చర్చలు సాగాయి. మరో వైపు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా తమకు కలసివస్తుందని అంచనా వేసింది. అయితే అందుకు భిన్నంగా కర్నాటకలో ఒకే దఫాలో ఎన్నికల నిర్వహణ అన్నది బిజెపి తనకు అనుకూలంగా ఉండేలా చేసుకుందన్న విమర్శలు ఉన్నాయి. ఒక ప్రాంతంలో ఎన్నికల పక్రియ ముగిస్తే నాయకులందరినీ ఇతర ప్రాంతాలకు తరలించి అనుకూలం చేసుకోవచ్చునని ఆలోచించారు. అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలనుకున్నారు. జేడీఎస్ పార్టీ మాత్రం పాత మైసూరు, బెంగళూరు ప్రాంతాల్లో రెండు సార్లు జరిగితే బాగుంటుందని ఆశించింది. కనీసం వారం రోజుల వ్యత్యాసం ఉంటే మరింత మంది ప్రజలను కలుసుకోవచ్చని నేతలు అనుకున్నారు. కానీ కేంద్ర ఎన్నికల కమిషన్ బుధవారం విడుదల చేసిన షెడ్యూల్లో ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో రాజకీయ పార్టీలు కొంత ఊపిరి పీల్చుకున్నాయి. విడతలవారీ పోలింగ్ జరిగితే అగ్రనేతల సభలు పెరిగేవి, ప్రస్తుతం ఆ అవకాశం లేకుండాపోయింది. గతంలో కర్ణాటకలో కాంగ్రెస్‌తో కలిసి జేడీఎస్ సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ మద్దతుతో 2018 మే నుంచి 2019 జూలై వరకు కుమారస్వామి కర్ణాటక సీఎంగా పనిచేశారు. తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో సీఎం పదవిని కోల్పోయారు. కర్ణాటకలో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. క్షేత్రస్థాయి పరిణామాలతో పాటు..రాహుల్‌పై సస్పెన్షన్ వేటు తరవాత కాంగ్రెస్‌కు ఆదరణ పెరిగిందన్న భావన ఉంది. ఈ క్రమంలో ఒంటిరి పోరాటం చేయాలన్న ఆలోచపై కుమారస్వామి మనసు మార్చుకున్నట్లు ప్రచారం సాగుతోంది.

కర్ణాటకలో కాంగ్రెస్‌తో కలసి వెళితే ఉమ్మడిగా అధికారం చేజిక్కించుకోవచ్చన్న ఆలోచనలో కుమారస్వామి ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ కూడా ప్రస్తుత పరిస్థితులను తనకు అనుకూలంగ ఆమార్చుకుని పాగా వేయాలని చూస్తుంది. మొత్తంగా కర్నాటకలో పోటీ త్రిముఖమా..బహుముఖమా అన్నది త్వరలోనే తేలనుంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## కాపాడిన తోక

"జంతువులు మీరు కదలండి, అన్నీ బయలుదేరాయి. అన్నపిల్ల రామచిలుక "పాట తెలుగు పాడనా "అంటూ ఎగిపోయింది.

" మామా ఈ చిట్టీ చిలుక ఒకటి నాప్రాణాలు తీయడానికి. అది తిడుతుందో, పొగుడుతుందో, చెపుతుందో, పాడుతుందో అర్థమై చావదు



"అన్నాడు కుందేలుతో కోతి."

అల్లుడూ అది పదాలను వెనుక ముందు వేసి మాట్లాడుతుంది. అడవిలోని జంతువులన్ని బయలు దేరాయట. మనలను కదలమనీ చెప్పింది" అన్నాడు కుందేలుమామ.

కుందేలు, కోతి సింహ రాజుగారి ప్రసంగం వినడానికి బయలు దేరాయి.

అమరావతి నగర సమీపంలోని కృష్ణానది తీర ప్రాంతమైన అడవిలోని జంతువులన్ని సమావేశం అయ్యాయి. "రాతిలోనూ, పుట్టలోనూ, చెట్టులోనూ దేవుడిని చూడగలిగిన మనిషి, సాటి వారి పట్లగానీ, మనవంటి మూగజీవాలపట్ల కనికరం లేకుండా ప్రవర్తిస్తూన్నాడు. పైగా మన అడవులను వారి అవసరాలకు విచ్చలవిడిగా ధ్వంసంచేస్తూ, ఆక్రమించుకొని నగరాలు నిర్మించుకుంటున్నిడు.ఇలా అయితే మన మనుగడ మరింత జఠిలం అవుతుంది.ఈ విషయంలో మనం నిస్సహాయులుగా మిగిలి పోతున్నాం"అన్నాడు సింహారాజు.

"సభ ముగించబోతున్నాం. ఈవిషయం పై మనందరం మరో మారు ఉమ్మడి ఆలోచన చేయవలసి ఉంది".అన్నాడు నక్కమంత్రి.

"అది సరేగాని, మనిషికి లేని తోక మన జంతువులకు ఎందుకు ఆ దేవుడు ఇచ్చాడో అనవసరంగా, తోక వలన ఎటువంటి ప్రయోజనం లేదుకదా!"అన్నాడు కోతిబావ.

"నిజమే రొయ్యకు,జల్ల చేపకు లేదా బారెడు మీసం వృధాగా" అన్నది పిల్లరామచిలుక."అంతే అంతే"అని గెంతుతూ పక్కనే ఉన్న లోయలోనికి కాలు జారి పడిపోయింది కుందేలు మామ.

"బాబోయ్ రక్షించండి కాపాడండి. మా యింటాయన లోయలో పడ్డాడు అని అరవసాగింది కుందేలు.

"అత్తా! ప్రశాంతంగా ఉండు కుందేలు మామను కాపాడేందుకు సింహారాజు గారు ఏదైన మార్గం చెపుతారు"అన్నది తాబేలు.

క్షణకాలం ఆలోచించిన సింహరాజు "మిత్రులారా ఇప్పుడు మనవద్ద తాళ్ళు, ఊడలు అందు బాటులో లేవు, ఈలోయ లోతు తక్కువగానే ఉంది. కనుక ఏనుగన్నతోక కొండ చిలువ, కొండచిలువ తోక తోడేలు, తోడేలు తమ్ముడి తోక నక్కమామ, నక్కతోక కోతిబావ, ఇలా ఒకరి తోక ఒకరు తమ నోటితో పట్టుకుని లోయలోనికి జారండి. చివరిగా కోతిబావ ఉండి కుందేలు మామను తన చెతులతో పట్టుకుంటాడు. వీలు కాకుంటే తన తోకను కుందేలు మామకు నోటికి అందిస్తాడు.

అనంతరం అలా ఒకరి తోక ఒకరు పట్టుకుని ఉంటారు కాబట్టి మీరంతా తేలిక బరువు కలిగిన వారు కనుక ఏనుగు అన్న మీ అందరిని పైకి లాగుతాడు"అన్నడు సింహరాజు.

క్షణాలలో సింహరాజు ఆలోచన అమలు చేయబడింది. కుందేలు మామ సురక్షితంగా లోయలోనుండి వెలుపలకు వచ్చాడు.జంతువులన్ని ఆనందంతో కేరింతలు కొట్టాయి.

"ఇప్పుడు తెలిసిందా! తోక విలువ"అన్నాడు మంత్రి నక్కమామ."బుద్ధి వచ్చింది. శరీరంలోని ప్రతి అవయవం విలువైనదే. ఏది తక్కువకాదు ఏది ఎక్కువ కాదు. దేని విలువ దానిదే!"అన్నాడు కోతిబావ.

"తమ్ముళ్ళు ఐకమత్యంగా మనందరం ఉండటం వలనే కుందేలు మామను కాపాడగలిగాము. కనుక ఐకమత్యమే మహాబలము అని తెలుసుకోండి". అన్నాడు ఏనుగు అన్న.ఆనందంగా జంతువులన్ని తమ నడక సాగించాయి.

– డా.బెల్లంకొండ నాగేశ్వరరావు.
చెన్నయ్, 9884429899.

## శతాధిక వసంతాల ఆంధ్ర పత్రిక దిన పత్రిక

### ఏప్రిల్ 1...ఆంధ్రపత్రిక దిన పత్రిక ప్రారంభ దినం

స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర వహించిన తెలుగు పత్రిక ఆంధ్ర పత్రికకు పత్రికా రంగంలో విశిష్ట స్థానం ఉంది. తెలుగులో మొట్టమొదటి వార్తాపత్రిక 1885లో వెలువడింది. ఆంధ్ర ప్రకాశిక అనే పత్రికను ఆవుల చినపార్థసారథి నాయుడు ప్రారంభించారు. తరవాత కాలంలో కళష్ణా పత్రిక (1901), స్వరాజ్య (1905), ఆంధ్ర ( వార) పత్రిక (1907), ఆంధ్ర (దిన) పత్రిక (1914), కాంగ్రెస్ 1921), జమీన్ రైతు (1930), వాహిని 1935), ఆంధ్రప్రభ 1938) ఇలా తెలుగులో పత్రికలు తెలుగు నాట ప్రారంభించ బడి ఆదరించ బడ్డాయి.

తెలుగు పంచాంగం ప్రకారం ఆనంద నామ సంవత్సరం చైత్ర శుద్ధ


ఆంధ్రపత్రిక
The Andhra Patrika, Madras.
Founder: K. Nageswara Rao
భారతదేశ స్వాతంత్ర్యసిద్ధి
ఆసియాఖండానికేగాక, సకలప్రపంచానికీ మహోత్కృష్టసమయం
ప్రాగ్గగనాన నూత్న తార ఉదయిస్తున్నదని నెహ్రూప్రబోధ
మన స్వాతంత్ర్యసౌధం నిర్మించిన మహాశిల్పి గాంధీజీకి జోహార్లు
స్వయం కృషికి విజయం
"మహాత్ముని మహోజ్జ్వల నాయకత్వాన సాగిన అహింసా సమరఫలం"

షష్ఠి నాడు ఆంధ్ర దిన పత్రిక పుట్టువు నొందింది.1814 ఏప్రిల్ 1వ తేదీన తెలుగు వారి అభిమాన దిన పత్రిక పురుడు పోసుకుంది. వాస్తవంగా 1908 సంవత్సరం సెప్టెంబరు 9 తేదీన, తెలుగు కాలమానంలో కీలక నామ సంవత్సరం భాద్రపద శుద్ధ చతుర్థి హిందువులకు పండుగ దినమైన వినాయక చవితి నాడు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర పత్రికను వారపత్రికగా ప్రారంభించారు. ఇది బంబాయి లోని తత్వవివేచక ముద్రాక్షర శాలలో ముద్రించ బడేది.

1910 నుండి ఆంధ్రపత్రిక 'ఉగాది సంచిక'లను ప్రచురించడం మొదలు పెట్టింది. సంవత్సరాది సంచికలు ఎక్కువ పేజీలతో ప్రత్యేక వ్యాసాలు, ఇతర రచనలతో విలక్షణంగా ఎప్పటికీ దాచు కొనేవిగా ఉండేవి. మొదటి ఉగాది సంచికలో 248 పేజీలు 126 చిత్రపటాలు ఉన్నాయి. కేవలం ముద్రణకే రెండు నెలలు పట్టేదట. అప్పటి ప్రసిద్ధ రచయితలు, పరిశోధకులు, కవులు రచనలు చేసేవారు. సంవత్సరం మొత్తంలో జరిగిన రాజకీయ, సాంఘిక, సాంస్కఅతిక సంఘటనలను ఇందులో ప్రస్తావించే వారు. అయితే 1914 సంవత్సరంలో పత్రికను మద్రాసుకు తరలించారు. అదే సంవత్సరం ఆంధ్రపత్రిక దిన పత్రికగా ఏప్రిల్ 1 వ తేదీన ప్రచురణ ప్రారంభమైంది.

నాగేశ్వరరావు తరువాత శివలెంక శంభుప్రసాద్ ఆంధ్ర పత్రిక దిన, వార పత్రికలకు, భారతికి సంపాదకులైనారు. ఆయన కాలంలోనే హైదరాబాదు, విజయవాడలలో ఆంధ్రపత్రిక ఎడిషన్లు ప్రారంభ మయ్యాయి..


2017లో ఆంధ్రపత్రికను రేపల్లె నాగభూషణం అలియాస్ పాంచజన్య అనే సీనియర్ జర్నలిస్టు ఆధ్వర్యంలో నడిపించారు. దాదాపు ఏడాదిన్నర తర్వాత పాంచజన్య మరణించడంతో 1991లో పత్రిక నిలిచి పోయింది. తరువాత 1995లో పత్రికా ప్రారంభోత్సవానికి భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరు కాగా, పత్రిక పున:ప్రస్థానం మొదలైంది.

కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఆంధ్ర పత్రిక బ్రిటీష్ పాలనలో దేశం ఉన్న స్థితిలో, తెలుగువారిలో రాజకీయ చైతన్యం తీసుకు రావడానికి ఉపకరించింది. భారత జాతీయోద్యమాన్ని పత్రిక సూత్ర ప్రాయంగా సమర్థించడమే కాక, తొలినాళ్ళ నుంచీ గాంధేయ వాదానికి మద్దతుగా నిలిచింది. 1936 కాలంలో తెలుగునాట కమ్యూనిస్టులు పల్లెల్లోకి కమ్యూనిస్టు, సోషలిస్టు సాహిత్యం తీసుకు వెళ్ళినప్పుడు ముందు ఆ ఊరిలో ఆంధ్రపత్రిక తెప్పించే వారెవరనేది కనుక్కునేవారు.

ఆంధ్రపత్రిక తెప్పించేవారు కనీసం రాజకీయ, సాంఘిక విషయాల పట్ల కొంత అవగాహన అయినా కలిగివుంటారన్నది వారి అంచనా. అప్పటి వరకూ తెలుగు పత్రికలన్నీ గ్రాంధిక భాషలో ఉండగా, తెలుగు పత్రికా రంగ చరిత్ర 1941 నుంచి ఒక కొత్త పుంత తొక్కే దిశగా అడుగులు వేసింది. నార్ల వెంకటేశ్వరరావు ఆంధ్రప్రభ సంపాదకత్వాన్ని చేపట్టడం, గిడుగు రామమూర్తి వ్యావహారిక భాషా ఉద్యమం, తాపీ ధర్మారావు వాడుక భాష వినియోగ ప్రయోగాలు ఊతం ఇవ్వగా, పత్రికా రచనలో ప్రజల భాషను ఒక పద్ధతిలో ప్రవేశపెట్టి, వాడుక భాషలోనే వార్తలను అందించే ఆధునిక సంప్రదాయానికి తెరలేచింది.

ఒకనాడు సమాజ శ్రేయస్సే పత్రికల ప్రధాన లక్ష్యం ఉండేది. అందుకే ఆ నిబద్ధత కారణంగానే ఎక్కువ కాలం పత్రికలు మనగలిగాయి. ప్రస్తుతం యజమానుల వ్యాపార, రాజకీయ ప్రయోజనాలకు సాధనాలుగా పత్రికలు ఉపయోగ పడు తున్నాయి.

దీర్ఘకాలిక మనుగడ, ప్రజాదరణ కోసం ఈ ధోరణి మారాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.



–ఆర్కె సంగనభట్ల
9440595494

### సింప్లిఫోర్జ్ క్రియేషన్స్తో కలసి

# ఐఐటీ హైదరాబాద్ అరుదైన ఘనత

### భారతదేశపు మొట్టమొదటి ప్రోటోటైప్ బ్రిడ్జ్, స్వదేశీ 3D ప్రింటింగ్ టెక్నాలజీతో రూపకల్పన

హైదరాబాద్ మార్చ్ 31 (ప్రజా మంటలు): ఐఐటీ హైదరాబాద్ లో, సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ సహకారంతో భారతదేశపు మొట్టమొదటి ప్రోటోటైప్ 3డి ప్రింటెడ్ బ్రిడ్జి ను అభివఅద్ధి చేసింది. దీన్ని ఐఐటీ హైదరాబాద్ సివిల్ ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్ కె.వి.ఎల్. సుబ్రమణ్యం, పరిశోధన తీసుకొచ్చారు. బ్రిడ్జ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ సుబ్రమణ్యం మాట్లాడుతూ.. 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ వాడకం ఊపందుకొంటుందని చెప్పారు. తక్కువ వ్యవధిలో నిర్మాణాలను పూర్తి చేయగల సామర్థ్యం 3డీ కాంక్రీట్ టెక్నాలజీకి ఉందని తెలిపారు. నిర్మాణ రంగంలో ఈ టెక్నాలజీ అనూహ్య మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నిర్మాణరంగంలో వస్తున్న అధునాతన సాంకేతికతకు అనుగుణంగా ఈ త్రీడీ కన్స్ట్రక్షన్ ప్రింటింగ్ టెక్నాలజీ పని చేస్తుంది. ఇందుకు అవసరమైన



బఅందంతో కలిసి రూపకల్పన చేశారు. 3డి కాంక్రీట్ ప్రింటింగ్ సొల్యూషన్స్ అందించడంలో ప్రత్యేకత కలిగిన స్టార్టప్ కంపెనీ సింప్లిఫోర్జ్ ఈ బ్రిడ్జ్ ను ముద్రించింది.

పాదాచారులు కోసం రూపొందించిన ఈ బ్రిడ్జి లోడ్ టెస్టింగ్ దశలో ఉంది. కాంక్రీటు, ఉపబల వినియోగాన్ని తగ్గించడానికి ఫారమ్ ఆప్టిమైజేషన్‌ను అనుసరించి ఐఐటీ హైదరాబాద్‌లో ఈ వంతెనను తయారు చేశారు. 'మెటీరియల్ ఫాలోస్ ఫోర్స్' అనే పద్ధతిని ఉపయోగించి ఈ వంతెనను రూపొందించారు. ఇండస్ట్రియల్ రోబోటిక్ ఆర్మ్ 3డి ప్రింటర్‌ని ఉపయోగించి, సింప్లిఫోర్జ్ ప్రింటింగ్ ఫెసిలిటీలో 2 గంటల వ్యవధిలో బ్రిడ్జ ఆఫ్–సైట్ ప్రింట్ చేసి సిద్దిపేటలోని చార్విత మెడోస్‌లో అందుబాటులోకి సాకేంతికతను ఇందులో ఉపయోగించారు. అంతేగాకుండా ఈ సాంకేతికతతో మన అవసరాలకు తగ్గట్టుగా నిర్మాణాలను డిజైన్ చేసుకోవచ్చు. దీనితో నిర్మించే నిర్మాణాలు ప్రకఅతి వైపరిత్యాలను సైతం తట్టుకుని నిలబడేలా ఉండనున్నాయి. దీనికి తోడు ఈ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా నిర్మాణాలు చాలా త్వరగా, సులభంగా పూర్తి అవుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు గర్వంగా ఉందని సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ హరికఅష్ణ జీడిపల్లి అన్నారు. మౌలిక సదుపాయాలు, ఇతర పరిశ్రమల్లో త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ అవకాశాలను అన్వేషించడానికి ఈ ప్రాజెక్టు ఇతరులకు స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోలవరంపై కేంద్రం కప్పదాటు వ్యవహారం

పోలవరానికి కేంద్రం కల్పిస్తున్న అడ్డంకులపై నిలదీసి పోరాడడంలో వైసిపి ప్రభుత్వం పెద్దగా ఆసక్తి చూపడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పోల వరంపై చంద్రబాబుపై విమర్శలకే మంత్రులు, సిఎం జగన్ ప్రాధాన్యం ఇస్తున్నారు. అలాకాకుండా కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారు. దీంతో విభజన జరిగి 9 ఏళ్లు కావస్తున్నా పోలవరం పూర్తి కాలేదు. నిర్వాసితులకు పరిహారం దక్కలేదు. నిధులు సాధించి సకాలంలో ప్రాజెక్టును పూర్తి చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అంటిముట్టనట్లుంటోంది. కేంద్రం వద్దకెళ్లి నిధులను దుగుతున్నాం అని చెపుతున్నా..ప్రగతి మాత్రం కనిపించడం లేదు. ఇటీవల అసెంబ్లీ సాక్షిగా చేసిన పనులకు రూ.2,600 కోట్లు కేంద్రం చెల్లించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెల్లడించగా, కేంద్రం ఇచ్చింది 828 కోట్లు మాత్రమే. కొత్త డిపిఆర్ ఆమోదానికి సమయం పడుతుంది కాబట్టి ఆలోపు అత్యవసరంగా రూ.15 వేల కోట్లివ్వండని అడగ్గా, కొత్త డిపిఆర్‌ను బుట్టదాఖలు చేశామని కేంద్రం లేఖ పంపింది. అలాగే 2005 అనంతరం 18 ఏళ్లు నిండిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వడం సాధ్యం కాదంది. కేంద్రం రాష్ట్రానికి ఈ విధంగా అన్యాయం చేస్తున్నా గట్టిగా ఒత్తిడి చేయడం లేదు. ఇది జాతీయ ప్రాజెక్టు కనుక పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రానిదే. నిర్వాసితుల పునరావాసంపై తొలిదశ, మలిదశ, అని వక్ర భాష్యాలు చెపుతున్న కేంద్రానికి రాష్ట్ర సర్కారు తీరు దారుణంఅకాక మరోటి కాదు. 2017–18 ధరలకనుగుణంగా రాష్ట్రం రూ.55 వేల కోట్లకు కొత్త డిపిఆర్ పంపగా సాంకేతిక సలహా మండలి ఆమోదిం చింది. రివైజ్డ్ కాస్ట్ కమిటీ రూ.47 వేల కోట్లకు కుదించింది. నిర్వాసితుల పునరావాసానికే రూ.30 వేల కోట్లు కావాలి. నిర్వాసితులందరికీ పునరావాసం కల్పించాకే ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న అంతర్జాతీయ నిబంధన లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాటించి ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. ఎపికి జీవనాడిగా అభివర్ణించే పోలవరం జాతీయ ప్రాజెక్టుపై కేంద్ర బిజెపి ప్రభుత్వం పూటకోమాట చెబుతూ గందరగోళం సృష్టిస్తోందని సిపిఐ నాయకుడు రామకృష్ణ ఘాటుగగా విమర్శించారు. నిర్మాణ పనులు, నిర్వాసితుల సహాయ, పునరావాసం అడుగు ముందుకు పడని దయనీయ స్థితి ఉండగా, కేంద్రం చేస్తున్న గజిబిజితో ప్రాజెక్టు మనుగడే ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గడచిన వారం రోజుల్లో పార్లమెంట్‌లో కేంద్ర మంత్రుల ప్రకటనలు దోబూచులాడగా, నిధుల విషయమై తాజాగా ఆర్థికమంత్రిత్వశాఖ రాష్ట్ర సర్కారుకు పంపిన లేఖ మరింత అయోమయంలో పడేసిందని రామకష్ణ



అన్నారు. పూర్తి చేసిన పనులకుగాను రూ.828 కోట్లు విడుదల చేస్తూ, ఇంకా ఇవ్వాల్సింది రూ.1,249 కోట్లేనని బాంబు పేల్చింది. 2013–14 ధరల ప్రకారం రూ.20 వేల కోట్ల అంచనాకే కట్టుబడి ఉన్నట్లు మరోమారు స్పష్టం చేసింది. సవరించిన సవివర ప్రాజెక్టు రిపోర్టు మేరకు ఇంకా కనీసం రూ.30 వేల కోట్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించగా ఆ ప్రస్తావన చేయలేదు. లోక్‌సభలో మంత్రి ప్రహ్లాద్‌సింగ్ జోషి సమాధానమిస్తూ తొలి దశలో ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లేనన్నారు. రాజ్యసభలో మరో మంత్రి బిశ్వేశ్వర్ తుడు జవాబు చెబుతూ గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం ఎత్తు 45.72 మీటర్లుగా చెప్పుకొచ్చారు. విభజన చట్టం ద్వారా జాతీయ హోదా సంతరించుకున్న ప్రాజెక్టుపై కేంద్రం వ్యవహరిస్తున్న తీరు దాని బాధ్యతారాహిత్యాన్ని తెలుపుతుందని రామకృష్ణ మండిపడ్డారు. పోలవరాన్ని ఆది నుంచీ కేంద్రం వివాదాస్పదం చేస్తోంది. ఇరిగేషన్ కాంపొనెంట్‌నే భరిస్తాం నిర్వాసితుల విషయం తమకు సంబంధం లేదని చెప్పడం దారుణమని సిపిఐ నేత అన్నారు. ప్రతిపాదిత ఎత్తులో ప్రాజెక్టును నిర్మిస్తే 1.06 లక్షల కుటుంబాలు నిర్వాసితులవుతున్నాయి. అత్యధికులు గిరిజనులే. అంచనాలను దాటి ఎక్కువ ప్రాంతాలు కొద్దిపాటి వరదలకే మునిగాయి. పునరావాస కాలనీలు సైతం మునిగాయి. కాంటూరు లెక్కలు తప్పుల తడకలని తేలిపోయింది. ప్రభుత్వ గణాంకాల బట్టి చూసినా ఇప్పటికి 22 శాతానికే పునరావాసం పూర్తయింది. ప్రాజెక్ట్ కోసం తమ సర్వస్వం ధారపోసిన లక్షలాది మంది నిర్వాసితుల పునరావాసుల సంక్షేమాన్ని గాలికొదిలేయడం దారుణమని రామకృష్ణ అన్నారు.




## కుక్కల దాడిలో మరో బాలికకు గాయాలు

### తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలింపు

హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): ఇటీవల గ్రామాలు, నగరంల్లో ఎక్కడ చూసినా వీధి కుక్కల దాడి ఘటనలు జరుగుతున్నాయి. తాజాగా గాజులరామారం, చెన్నకేశవ నగర్ వీధి కుక్కలు మరోసారి దాడి చేశాయి. ఇంటిముందున్న 10 ఏళ్ల బాలిక అన్విత పై వీధి కుక్కల దాడి చేశాయి. వీధి కుక్కలు బాలిక కుడి తొడను తీవ్రంగా గాయపరిచాయి. పాల ప్యాకెట్ కోసం ఉదయం షాపుకు వెళ్ళే క్రమంలో వీధి కుక్కలు దాడి చేశాయి. వీధి కుక్కలు దాడి చేయడంతో అన్విత అనే బాలిక పెద్దగా కేకలు వేసింది. దీంతో అప్రమత్తమైన స్థానికులు తనను కుక్కల దాడి నుంచి కాపాడారు. దాంతో ఆ పాపకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. కుక్కల దాడిలో అన్వితకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తమ వీధిలో కుక్కలు బెడద అధికంగా ఉందని జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్విత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.

## ఆమ్వే లాంటి కంపెనీ యాడ్స్ నుంచి తప్పకోండి

### మోసపూరిత కంపెనీలకు బ్రాండ్‌గా ఉండకండి

### అమితాబ్‌ను కోరిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): మోసపూరిత కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండడం వల్ల ప్రజలు మోసపోతారని, అందువల్ల అటువంటి కంపెనీ





యాడ్స్‌లో నటించవద్దని బిగ్‌బి అమితాబ్‌కు తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఆమ్వే కంపెనీ యాడ్స్‌లో అమితాబ్ నటించడంపై సజ్జన్నార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కంపెనీలు తమ ప్రాడక్ట్స్ ను అమ్ముకోవడం కోసం ప్రముఖులతో యాడ్స్ తయారు చేయిస్తారు. కోట్లు పెట్టి సెలబ్రిటీలతో యాడ్స్ తీసి సొమ్ము చేసుకుంటాయి ఈ కంపెనీలు. సెలబ్రిటీలు కూడా ఆ కంపెనీలు ఉత్పత్తి చేసే వస్తువులు, ప్రాడక్ట్స్ మంచివా, హానికరమైనవా చూడకుండా ప్రకటనల్లో నటిస్తారు. తర్వాత చిక్కుల్లో ఇరుక్కుంటారు. బిగ్ బి అమితాబ్ బచ్చన్ కూడా అమెరికాకు చెందిన ఆమ్వే కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు. అయితే ఇలాంటి యాడ్స్ చేయొద్దని తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అమితాబ్ కి సూచించారు. ఆమ్వే లాంటి మోసపూరిత కంపెనీలకు సహకరించొద్దని ట్విట్టర్లో అభ్యర్థించారు. దేశ సామాజిక వ్యవస్థలను దెబ్బతీస్తున్న ఇలాంటి గొలుసు కట్టు సంస్థలను ప్రమోట్ చేయొద్దని సెలబ్రిటీలకు సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఆమ్వే కంపెనీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కామ్ కు పాల్పడుతోందని ఈడీ 2022 లో ఆరోపించింది. ఆమ్వే ఆస్తులను సీజ్ చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది.

## ఇండోర్ ఘటనలో 35కు చేరిన మృతుల సంఖ్య

ఇండోర్,మార్చి31(ప్రజామంటలు): మధ్యప్రదేశ్ రాజధాని ఇండోర్‌లో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా మెట్లబావి పైకప్పు కూలిన ఘటనలో మృతుల సంఖ్య 35కు చేరింది. ఇండోర్‌లోని పటేల్ నగర్‌లోని బలేశ్వర్ మహదేవ్ జులేలాల్ గుడిలో హవనం జరుగుతున్నప్పుడు ఆలయంలో ఉన్న మెట్ల బావి పైకప్పు కూలిపోయింది. పైకప్పు ఒక్కసారిగా కూలడంతో దాదాపు 50 మంది భక్తులు అందులోపడిపోయారు. దీంతో ఇప్పటివరకు 35 మంది చనిపోయారు. మరో 18 మంది గాయపడి చికిత్స పొందుతున్నారని నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. 19 మందిని ప్రమాదం నుంచి రక్షించారు. ఇండోర్‌లోని మహదేశ్ జులేలాల్ ఆయంలో గురువారం జరిగిన రామనవమి ఉత్సవాలను చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయంలో స్థలం లేకపోవడంతో వేడుకలను చూసేందుకు కొందరు భక్తులు గుడిలో ఉన్న మెట్ల బావిపై కూర్చున్నారు. అయితే బరువు అధికమవడంతో పురాతనమైన ఆ బావి పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో సుమారు 50 మంది భక్తులు అందులో పడిపోయారు.

## నిజామాబాద్‌లో మరో మెడికో ఆత్మహత్య

### హాస్టల్ గదిలో ఉరేసుకుని చనిపోయిన సనత్

### వరుసగా రెండో ఘటనతో విద్యార్థుల్లో ఆందోళన

నిజామాబాద్,మార్చి31(ప్రజామంటలు): నిజామాబాద్ జిల్లాలో మరోమ మెడికో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇటీవలే ఓ మెడికో ఆత్మహత్య చేసుకోవడం తరవాత మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. నిజామాబాద్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ స్టూడెంట్ సనత్ శుక్రవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ లోని తన గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడు. తెల్లవారుజామున ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సనత్ ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు.







మృతుడు సనత్ ది పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిగా గుర్తించారు. మెడికల్ స్టూడెంట్ ఆత్మహత్యపై కాలేజీ నిర్వహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సనత్ ఆత్మహత్యకు కారణాలు ఏంటీ.. ఎందుకు ఇలా చేశాడు అనే విషయాలపై అతని స్నేహితులు, సహచర విద్యార్థుల ద్వారా వివరాలు రాబడుతున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి నుంచి కూడా వివరాలు సేకరిస్తున్నారు. కాగా నెల రోజుల క్రితం నిజామాబాద్‌లో హర్ష అనే మెడికల్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ వైద్య విద్యార్థి స్వస్థలం మంచిర్యాల జిల్లా జిన్నారం. అర్ధరాత్రి రెండు గంటల వరకూ తోటివారితో కలిసి చదువుకున్న హర్ష.. తెల్లవారేసరికి హాస్టల్ గదిలో శవమై కనిపించాడు. ఏమైందో ఏమో కానీ ఉరేసుకుని బలవన్మరణం పాలయ్యాడు. హర్ష నిజామాబాద్ మెడికల్ కాలేజీలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు కారణం తెలియరాలేదు.

# ఆదానీ గురించి ప్రశ్నించడం వల్లే రాహుల్‌పై వేటు

### కేంద్రం తీరుపై కలసికట్టుగా పోరాడాలి

### పొత్తులన్నీ ఎన్నికల తరవాతే అన్న జానారెడ్డి

హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): కేంద్రం రాహుల్ గాంధీపై కక్ష పూరితంగా వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నేత జానా రెడ్డి విమర్శించారు. రాహుల్ ఎంపీ సభ్యత్వం రద్దు చేయడాన్ని ఖండించిన జానారెడ్డి.. ప్రతిపక్షాలు ఐక్యంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కేంద్రం తీరుపై 17 విపక్ష పార్టీలు పోరాటం చేస్తున్నాయని అన్నారు. కేంద్రం నియంతృత్వ ధోరణిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కేంద్రం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేస్తోందని జానారెడ్డి ఆరోపించారు. పార్లమెంట్‌లో ఆదానీ, మోడీల సంబంధాన్ని ప్రశ్నించినప్పటి నుంచే రాహుల్‌పై కక్ష కట్టారని ఆరోపించారు. ఆ తర్వాత వెనువెంటనే రాహుల్ కేసుపై కోర్టు తీర్పు ఇవ్వడం, అనర్హత వేటు వేయడం, బంగ్లాను ఖాళీ చేయాలని చెప్పడం ఇవన్నీ కుట్రలో భాగంగానే చేశారని జానారెడ్డి ఆరోపించారు. దేశంలో ఇంత వేగంగా తీర్పులు అమలైనటువంటి సందర్భాలు ఎక్కడా లేవన్నారు. అదాని పెట్టుబడులను ప్రశ్నిస్తున్న రాహుల్ గొంతును.. మోడీ నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మోడీ అప్రజాస్వామిక విధానాన్ని అడ్డుకోవాలన్నారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తుపై కాంగ్రెస్ జానారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల తర్వాత పొత్తు తప్పదనుకుంటే ప్రజలు నిర్ణయిస్తారంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దును జానారెడ్డి ఖండించారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కేంద్రం పనిచేస్తోందని, కేంద్ర నియంతృత్వ ధోరణిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కేంద్ర తీరుపై 17 ప్రతిపక్ష పార్టీలు కలిసి పోరాటం చేస్తున్నామని జానారెడ్డి చెప్పారు. ప్రతిపక్షాలు ఐక్యతగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలతో కలిసి పనిచేస్తామని, బీఆర్ఎస్ కూడా ఇప్పటికే రాహుల్ గాంధీకి అండగా నిలిచినట్లు చెప్పారు. రాహుల్ కేసులు పెడితే బీజేపీ వాళ్లంతా జైల్లో ఉంటారని హెచ్చరించారు. పార్లమెంట్‌లో అదానీ వ్యవహారంపై రాహుల్ గాంధీ మాట్లాడకుండా చేసేందుకే అనర్హత వేటు వేశారన్నారు. బీఆర్ఎస్‌తో పొత్తు అనేది ఎన్నికలప్పుడు నిర్ణయించుకుంటామని జానారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన కొడుకు వచ్చే ఎన్నికల్లో నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని



ఆయన తెలిపారు. దేశంలో పెట్టుబడిదారులకు బీజేపీ కొమ్ము కాస్తోందని, అదానీ గురించి ప్రశ్నించినందుకే రాహుల్‌పై వేటు వేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి అధికారం కోసం మోదీ సర్కార్ అరాచకం చేస్తోందని ఆరోపించారు. బీజేపీపై పోరుకు, ఎన్నికలకు సంబంధం లేదన్నారు. పార్లమెంట్‌లో రాహుల్‌పై వేటు వేయడంపై దేశం అట్టుడుకుతోందని, అదానీ కంపెనీలో షేర్లు కొనుగోలు చేసినవారు ఆందోళనకు గురవుతున్నట్లు తెలిపారు. మోదీ, అదానీ మధ్య ఉన్న సంబంధం బయటపెట్టినందుకే పార్లమెంట్‌లో రాహుల్ గొంతు నొక్కారని జనారెడ్డి విమర్శించారు. బీజేపీ వ్యతిరేక పార్టీలన్నీ కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని, ప్రజాస్వామ్య విలువలు కాపాడేది కాంగ్రెస్ మాత్రమేనన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే బీజేపీకి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని జానారెడ్డి పేర్కొన్నారు. పొత్తులపై జానారెడ్డి చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తు ఉంటుందని గత కొంతకాలంగా జోరుగా ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ సీనియర్ నేతలందరూ బీఆర్ఎస్‌తో పొత్తుకు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. కానీ రాహుల్ గాంధీ మాత్రం బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదంటూ గతంలో తెలిపారు.

## టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ విషయంలో నిర్లక్ష్యం

### లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం

### ప్రభుత్వ తీరుపై ఉద్యమకార్యాచరణ: మల్లు రవి

హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ విషయంలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యంగా పని చేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు




సంబంధించిన వ్యవహారంలో ఇంత నిర్లక్ష్యం దారుణమన్నారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ 30 లక్షల మంది నిరుద్యోగుల విషయంలో జరుగుతున్న అన్యాయలపై ప్రభుత్వం ఏ మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తోందని ఆరోపిం చారు. ఈ విషయంలో తెలంగాణ సమాజం చాలా ఆందోళనలో ఉందని.. కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పటికే పోరాటాన్ని ఉధృతం చేశామని చెప్పారు. ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడానికి, విస్తరించేందుకు టీపీసీసీ ఒక ఉద్యమ కార్యాచరణ కమిటీ వేసిందని, కమిటీ సమావేశం ఈ రోజు జరిగిందన్నారు. కమిటీ ఆధ్వర్యంలో వరుస ఉద్యమాలను చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. సిట్ విచారణ జరగక ముందే మంత్రి కేటీఆర్ ఇద్దరి వల్లనే ఈ పేపర్ లీక్ జరిగిందని చెప్పడం సిట్‌పై ప్రభావం చూపడమేనని మల్లు రవి అన్నారు. అందుకే సిబిఐ , సిట్టింగ్ జడ్జి (చేత విచారణ చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ కమిటీ రద్దు చేసి కొత్త కమిటీ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించాలని... గవర్నర్, రాష్ట్రపతి ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. అందుకోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను మినహాయించి అన్ని పార్టీలు, యువజన, విద్యార్థి సంఘాలతో కలిసి పోరాటం చేసి న్యాయం జరిగే విధంగా చేస్తామని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇవాళ ఈడీకి ఫిర్యాదు చేయనున్నట్లు మల్లు రవి స్పష్టం చేశారు. బలమూరి వెంకట్ మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ వ్యవహారం చాలా అక్రమాలతో కూడుకున్నదని, ఇప్పటికే ఈ అంశంలో కాంగ్రెస్ వీధి పోరాటాలు, రాజకీయ ఉద్యమాలు, న్యాయ పోరాటాలు చేయడం జరుగుతోం దన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

## మోడీని ప్రధాని అనాలంటేనే సిగ్గుగా ఉంది

### రాహుల్ సంధించిన ప్రశ్నలనే నేనూ సంధిస్తున్నా

### కేంద్రమంత్రి కిరణ్ రిజిజు..ఓ యూజ్‌లెస్ ఫెలో

### మీడియా సమావేశంలో రేణుకా చౌదరి ఫైర్

హైదరాబాద్,మార్చి31(ప్రజామంటలు): ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు యూజ్ లెస్ ఫెలో.. లుచ్చా గాడు. నాపై ప్రధాని మోదీ చేసిన వాఖ్యలపై లీగల్‌గా వెళ్ళే ఆలో చనలో ఉన్నాను. యూ హావ్ నో హార్ట్ మిస్టర్ మోదీ. కాంగ్రెస్ యాక్షన్ ప్లాన్ ఏంటో త్వరలోనే తెలుస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడేవన్నీ వాస్తవాలే. రాహుల్ అడిగే వాటికి సమాధానం చెప్పాలి. షారుఖ్ ఖాన్ ముస్లిం కాబట్టే ఆయన కొడుకుపై డ్రగ్స్ అభాండాలు వేసి అదానీ విషయాలు పక్కతోవ పెట్టించారు. అదానీ, మోదీ సంబం ధాలపై రాహుల్ ప్రశ్నించగానే ఆయన్ని టార్గెట్ చేశారు. రాహుల్ గాంధీకి ప్రధాని భయపడుతున్నారు. నిజాలు బయట పడుతు న్నాయని రాహుల్‌పై కుట్రలు చేస్తు న్నారు. మోదీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఫైనాన్షియల్ టైమ్స్‌పై పరువునష్టం దావా వేయొచ్చు కదా. మోదీ భారతదేశ కంఠాన్ని నొక్కుతున్నారు. రాహుల్ అడిగిన ప్రశ్నలనే రేణుక చౌదరిగా నేను అడుగుతున్నాను. కేసులు పెట్టినంత




మాత్రానా భయపడేది లేదు. మాకు ఎవరూ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన అవసరం లేదని ఘాటు విమర్శలు చేశారు. మోదీని ప్రధాని అనడానికి సిగ్గుగా ఉంది. 56 ఇంచుల చెస్ట్ ఉన్నమనిషికి 70 సంవత్సరాలు చేసిన అభివృద్ధి కనిపించడం లేదా? మోదీలెవరూ ఓబీసీలు కాదు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీకి వ్యతిరేకం కాదు. డ్రెస్సులు మార్చుకునే వాళ్ళకి దేశభక్తి గురించి ఏం తెలుస్తుంది? రాజ్యాంగ విలువలు తెలియని వాళ్ళు కొత్త పార్లమెంట్ భవనాలు కట్టి ఏం లాభం? భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ బలోపేతానికి కాదు అని పేర్కొన్నారు. రాహుల్‌ను తొక్కిపెట్టినంత మాత్రాన మోడీ సచ్చీలురు కాలేరని మండిపడ్డారు. కాంగ్రెస్ పక్షాన ప్రజలు ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో గట్టి బుద్ధి చెబుతారని రేణుక హెచ్చరించారు.

## మరో విద్యుత్ ఉద్యమానికి ఆస్కారం ఇవ్వొద్దు

### ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రామకృష్ణ లేఖ

విజయవాడ,మార్చి31(ప్రజామంటలు): రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్యమానికి ఆస్కారం ఇవ్వొద్దని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి రామకృష్ణ అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డికి రామకృష్ణ లేఖ రాశారు. ప్రజారంజక పాల నంటే పదేపదే విద్యుత్ భారాలు ప్రజలపై మోపటమేనా అని ప్రశ్నించారు. 2014 - 19 విద్యుత్ వినియోగంపై ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.2900 కోట్లు వినియోగ దారులపై భారం మోపారన్నారు. మరో రూ.3083 కోట్లు గుదిబండ వేసేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. 2020 - 21 విద్యుత్ వినియోగంపై ట్రూ అప్ చార్జీల పేరుతో యూనిట్‌కు 65 పైసల వరకు వసూలు చేసే ఆదేశాలు ఇవ్వటం తగునా అని నిలదీశారు. గత ఎన్నికల సందర్భంగా విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీ తుంగలో తొక్కారన్నారు. ఇది మాట తప్పటం, మడమ తిప్పటం కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానీ బొగ్గు కొనుగోలుకు అధిక ధర ఇస్తూ, ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపటాన్ని ఖండిస్తున్నా మన్నారు. విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని రామకృష్ణ లేఖలో డిమాండ్ చేశారు.

## రైతుల ధాన్యం రక్షణకు సహకరించిన పోలీసులు

సూర్యాపేట,మార్చి31(ప్రజామంటలు): రైతన్నకు అండగా నిలిచారు మఠంపల్లి పోలీసులు. రఘునాథపాలెంలో మార్చి 31వ తేదీ శుక్రవారం జోరు వర్షం కురిసింది. ఈ క్రమంలో తడుస్తున్న మిర్చి పంటను పట్టాలు కప్పుతూ కాపాడే ప్రయత్నం చేశారు పోలీసులు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెంలో ఎద్దుల పందాలు జరుగుతుండగా బందోబస్తుకు వెళ్లారు మఠంపల్లి పోలీసులు. ఆ సమయంలో అక్కడ ఒక్కసారిగా అకాల వర్షం కురిసింది. సమీపంలో వర్షంలో తడుస్తున్న మిర్చి పంటను చూసిన పోలీసులు చెలించి పోయారు. గాలి, వర్షం సైతం లెక్కచేయకుండా ఆ మిర్చి పంటను రైతులతో కలిసి కాపాడుతానికి ప్రయత్నం చేశారు పోలీసులు. మఠంపల్లి ఎస్ఐ రవి తన సిబ్బందితో వర్షంలో తడుస్తు పంటను కాపాడే ప్రయత్నం చేశారు. పోలీసులు చేసిన ఈ మంచి పనిని చూసిన జనాలు శభాష్ పోలీస్ అంటూ ప్రశంసించారు.

## ఉద్యోగంలో నిత్యం ఒత్తిడి


### ఆత్మహత్య చేసుకున్న టెక్కీ

రంగారెడ్డి,మార్చి31(ప్రజామంటలు): నగర శివారు నార్సింగి లో విషాదం చోటుచేసుకుంది. ఉద్యోగంలో ఒత్తిడి ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నది. పుప్పాలగూడ లో నివాసం ఉంటున్న వినోద్ కుమార్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన గదిలో.. గురువారం రాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వినోద్ ఉద్యోగం విషయంలో.. తను పనిచేస్తున్న సంస్థ తరచూ ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. వినోద్ స్వస్థలం గుంటూరు జిల్లాగా గుర్తించారు. హైటెక్ సిటీలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు వినోద్. కంపెనీలో తీవ్ర ఒత్తిడి ఉంది. దీంతో కొన్ని రోజులుగా మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. తన ఉద్యోగం పోవటం ఖాయమనే అభిప్రాయానికి వచ్చాడు. దీనికితోడు ఇప్పటికే పలు సాఫ్ట్ వేర్ కంపెనీలు లేఆఫ్ లు ప్రకటిస్తుండే సరికి, వినోద్‌కు కూడా తన జాబ్ పై నమ్మకం పోయింది. ఆందోళన ఎక్కువైంది. కొంతకాలంగా డిప్రెషన్ లో ఉంటున్న వినోద్ తన గదిలో ఫ్యాన్ కు ఉరేసుకుని చనిపోయాడు. వినోద్ మరణ వార్తతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఐదేళ్ల క్రితమే వినోద్ కు పెళ్లయ్యింది. ఇప్పటివరకు తన వైవాహిక జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వినోద్ ఆత్మహత్యపై కేసు నమోదు చేసిన నార్సింగ్ పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాకిస్థాన్‌లో మరో దారుణ హత్య

### హిందూ డాక్టర్‌ను వేటాడి అంతమొందించిన ముష్కరులు

కరాచీ,మార్చి31(ప్రజామంటలు): పాకిస్థాన్‌లో హిందువులేలక్ష్యంగా దాడులు, హత్యలు కొనసాగుతున్నాయి. వేటాడి వెంటాడి హిందువులను హత్య చేయడం, హిందూ అమ్మాయిలపై అత్యాచారలకు పాల్పడడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా కరాచీలో ప్రముఖ హిందూ డాక్టర్‌ను దుండగులు వెంటాడి హత్యచేశారు. కరాచీ మెట్రోపాలిటన్ కార్పొరేషన్



ఆఫ్ హెల్త్ మాజీ డైరెక్టర్, కంటి స్పెషలిస్ట్ డాక్టర్ బీర్బల్ జెనాని తన అసిస్టెంట్ డాక్టర్‌తో కలిసి కరాచీలోని రామ్‌స్వామి నుంచి గుల్షన్-ఈ-ఇక్బాల్ ప్రాంతానికి కారులో వస్తున్నారు. ఈ క్రమంలో లయారీ ఎక్స్‌ప్రెస్‌వే వద్ద కారును అడ్డగించిన దుండగులు.. ఆయనపై కాల్పులు జరిపారు. దీంతో బీర్బల్ అక్కడికక్కడే మృతిచెందారు. ఆయన సహాయకురాలైన మహిళా డాక్టర్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన డాక్టర్‌ను దవాఖానకు తరలించారు. డాక్టర్‌నే లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నదని పోలీస్ అధికారి ఆరీఫ్ అజీజ్ చెప్పారు. దుండగులను గుర్తించేందుకు సీసీ టీవీ ఫుటేజీ లను పరిశీలిస్తున్నామని వెల్లడించారు. కాగా, గతవారం దేశంలోని హిందూ వ్యాపారులను వేధించారు. వారు రంజాన్ ఆర్డినెన్స్‌ను అతిక్రమించారని, నిబంధనలకు విరుద్ధంగా తింటున్నారని పోలీసులు పలువురు వ్యాపారులపై దాడులకు పాల్పడ్డారు.

## చిక్కుల్లో మాజీ అధ్యక్షుడు ట్రంప్

### పోర్న్ స్టార్‌తో సంబధాలు ధృవీకరణ

న్యూయార్క్,మార్చి31(ప్రజామంటలు): అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిక్కుల్లో పడ్డారు. ఆయనపై నేరారోపణలను రుజువైనట్లు న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ ధృవీకరించింది. దీంతో అమెరికా చరిత్రలోనే తొలిసారిగా ఇలా నేరారోపణలు ఎదుర్కొన్న మాజీ అధ్యక్షుడిగా ట్రంప్ నిలిచారు. డొనాల్డ్ ట్రంప్ 2016లో ఎన్నికల ప్రచారంలో పోర్న్ స్టార్ స్టోర్మీ డానియల్స్ తో తనకున్న శారీరక సంబంధం బయటపడకుండా ఆమెకు డబ్బు చెల్లించి ఒప్పందం చేసుకున్నారని ట్రంప్ పై అభియోగాలు ఉన్నాయి. ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలంటూ ఆమె 2018లో కోర్టును ఆశ్రయించింది. అయితే



ట్రంప్ ఈ ఆరోపణలను అప్పట్లో కొట్టిపారేశారు. 2024లో మరోసారి అమెరికా అధ్యక్షుడిగా పోటీ చేసేందుకు సిద్ధమవుతోన్న తనపై కావాలనే ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అయితే పోర్న్ స్టార్ తో డబ్బు చెల్లింపులపై ట్రంప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన పర్సనల్ లాయర్ మైఖేల్ కోహెన్ తెలిపారు.

ట్రంప్ అధ్యక్ష పదవిలో ఉండటంతో హైప్రొ÷ల్ కేసుగా దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాయి. తనను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధమవుతోందని ,ఆందోళనలకు సిద్ధం కావాలని ట్రంప్ ఈ మధ్య తన అనుచరులకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే న్యూయార్క్ కోర్టు డొనాల్డ్ ట్రంప్ పై నేరారోపణలను ధృవీకరించింది. మరీ ట్రంప్ ను ఈ కేసులో అరెస్ట్ చేస్తారా? లేక విచారిస్తారా? ట్రంప్ లొంగిపోతాడా? అనేదానిపై చర్చనీయాంశంగా మారింది.

## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

**హనుమకొండ మార్చి 31 ( ప్రజా మంటలు) :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫిబ్రవరి 9 నుండి 27



వరకు నిర్వహించబడ్డ బీఏ, బీకాం ,బీఎస్సీ, బిఏ ఆనర్స్, బిఎస్సి ఒకేషనల్ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ప్రొ. మల్లారెడ్డి, ప్రిన్సిపల్ ఐలయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఐలయ్య మాట్లాడుతూ.. ఈ పరీక్షలకు మొత్తం 1160 మంది దరఖాస్తు చేసుకోగా1099 మంది పరీక్ష రాయగా 453 మంది 41.21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## పూదరి నిషాన్ కార్తికేయ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఉచిత రిజిస్ట్రేషన్

**ఇబ్రహీంపట్నం మార్చి 31 (ప్రజా మంటలు):** మండల పరిధిలోని వర్ష కొండ, వేములకుర్తి గ్రామాలలో పూదరి నిషాన్ కార్తికేయ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్తికేయ మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి బడుగు బలహీన



వర్గాల అందించినటువంటి అమోఘమైనటువంటి పథకం ఆయుష్మాన్ భారత్ పథకం, ఈ పథకంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా మోడీ ప్రభుత్వం ఆసరా కల్పిస్తుంది, ఆరోగ్యశ్రీ పథకం లాంటివి రాష్ట్రంలో మాత్రమే చెల్లుతుంది, కానీ ఆయుష్మాన్ భారత్ పథకం దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా చెల్లుబాటు అవుతుంది. ఈ పథకం ద్వారా సామాన్యుడు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాదు కార్పొరేట్ ఆసుపత్రిలోనూ చికిత్స చేయించుకునే అవకాశం ఉంది. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆరోగ్య భీమా ఉచితంగా లభిస్తుంది, ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాయ్ లింగారెడ్డి, దగ్గుల అశోక్, రామగిరి మధు, సల్కం గణేష్, దొంతుల గంగారాం, దగ్గుల శ్యామ్, యూత్ సభ్యులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పద్మ శ్రీ అవార్డు గ్రహీతకు ఆత్మీయ సత్కారం చేసిన చీర సుచిత్ర శ్రీకాంత్

**రాంగోపాల్ పేట్ డివిజన్ మార్చి 31 (ప్రజామంటలు):** పద్మ శ్రీ అవార్డు గ్రహీత, స్వీకార్ ఉపకార్ చైర్మన్ పి. హనుమంత్ రావును రాంగోపాల్ పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్, బిజేపి సీనియర్ నాయకులు చీర శ్రీకాంత్ శు



క్రవారం అయన నివాసం మారేడ్ పల్లిలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించి సన్మానిస్తూ వారు మానసిన, అంగ వైకల్యం పొందిన వారికి చేస్తున్న సేవను కొనియాడారు.

## చేల్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సైబర్ మోసాల పట్ల, నేరాల పట్ల పోలీసు శాఖచే అవగాహన

**హుజూరాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** తెలంగాణ మహిళా పోలీస్ విభాగం మరియు తెలంగాణ పోలీసు శాఖ వారు పాఠశాల విద్యాశాఖ సహకారంతో తెలంగాణలోని ఎంపిక చేసిన పాఠశాలలలో విద్యార్థులకు సైబర్ మోసాలు మరియు



నేరాల పట్ల అవగాహన కల్పించే సైబర్ అంబాసిడర్ ప్లాట్ఫారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈరోజు జడ్.పి.హెచ్.ఎస్ చెల్పూర్ పాఠశాలలో హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. రాజన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాలైన సైబర్ మోసాల పట్ల, నేరాల పట్ల అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజన్న మాట్లాడుతూ.... విద్యార్థులు వివిధ సోషల్ మీడియా ప్లాట్ఫారం లను వినియోగించేటప్పుడు మరియు ఆన్లైన్ ఆర్థిక లావాదేవీల నిర్వహణలో తగుజాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. సైబర్ మోసాలకు సంబంధించి ఫిర్యాదులను 1930 నంబర్ కు, ఇతర అత్యవసర సేవలకు గాను 100 నంబర్ కు ఫోన్ చేయవలసిందిగా సూచించారు.ఇట్టి కార్యక్రమంలో సైబర్ అంబాసిడర్ లుగా ఎంపిక చేయబడిన విద్యార్థులకు బ్యాడ్జీలను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, సైబర్ అంబాసిడర్ ప్లాట్ఫారం మెంటార్ పవన్ కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అదానీని కాపాడాలనే నరేంద్ర మోడీ బిజెపి ప్రయత్నం

- ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తుంది
- ఎఐసిసి సెక్రటరీ ఎ. సంపత్ కుమార్

**కరీంనగర్ మార్చి 31 (ప్రజామంటలు):** బిజెపి ప్రభుత్వ పాలనలో న్యాయవ్యవస్థ, పార్లమెంటు వ్యవస్థ అణిచివేయబడుతూ రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి బహిష్కరించడానికి ఖండిస్తూ టిపిసిసి పిలుపు మేరకు నేడు కరీంనగర్ జిల్లా డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఏసీసీ కార్యదర్శి ఏ సంపత్ కుమార్ మాట్లాడారు. సంపత్ కుమార్ విలేఖరులతో మాట్లాడుతూ.... దాదాపు తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో అటు న్యాయవ్యవస్థ, ఇటు పార్లమెంటు వ్యవస్థ ఈ రెండు వ్యవస్థలను వాళ్ళ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ విధానాలను పక్కనపెట్టి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాం గాన్ని సుమనత్వాన్ని స్వేచ్ఛను రాహుల్ గాంధీ గారిని కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని అణిచివేసైనా సరే అదానీని కాపాడాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ బిజెపి సర్వ ప్రయత్నాలు చేస్తుందిని అన్నారు. అదానీ వ్యవహారాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రశ్నించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ప్రసంగాన్ని మరియు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నాటి నుండి నరేంద్ర మోడీకి అదానీకి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని ఆర్థిక, వ్యాపార వాణిజ్య సంబంధాలను ఆధారాలతో సహా ఫోటో క్లిప్పింగ్లు వీడియో క్లిప్పింగ్ లతో సహా బయటపెట్టిన రాహుల్ గాంధీ ప్రసంగాన్ని పార్లమెంటు రికార్డుల్లో లేకుండా చేశారు. అనంతరం సూరత్ కోర్టులో స్టే విధించబడి ఉన్న కేసును 24 గంటల్లో రీ ఓపెన్ చేసి రాహుల్ గాంధీ గారి శిక్షపడే విధంగా చేసినారని సంగతి దేశ ప్రజలందరికీ తెలుసు. పార్లమెంటు సాక్షిగా ప్రధాని అదాని ఆర్థిక వ్యవహారాల గురించి రాహుల్ గాంధీ గారు సంధిస్తున్న ప్రశ్నలకు భయపడి 2019 ఎన్నికల ప్రచారంలో ఈ దేశాన్ని అప్పుల్లో నుంచి పారిపోయిన లలిత్ మోడీ హీరో మోడీ ఇలా దొంగలందరూ మోడీ అనే పేర్లు పెట్టుకున్నారని కర్ణాటకలో అన్న వ్యాఖ్యలకు సంబంధమే లేకుండా కోర్టు పరిధి దాటి తన సొంత రాష్ట్రమైన గుజరాత్ లోని సూరత్ కోర్టు లో ఒక బిజెపి ఎమ్మెల్యే ద్వారా కోర్టు కేసు వేయించి పరువునష్టం పేరుతో రాహుల్ గాంధీ కి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం, తీర్పుపై పైకోర్టులో అప్పీల్ కు అవకాశం ఇస్తూ 30 రోజుల గడువు ఇచ్చినప్పటికీ న్యాయవ్యవస్థ విలువలను కాలరాస్తూ పార్లమెంటరీ వ్యవస్థ భాగస్వామ్యమై కేవలం 24 గంటలు గడిచేలోపే రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దుచేస్తూ స్పీకర్ గెజిట్ జారీ చేయడం జరిగింది, 48 గంటలు దాటకముందే అధికారిక నివాసం ఖాళీ చేయాలని పార్లమెంటు కార్యాలయం నుండి ఉత్తర్వులు ఇవ్వడం వెనక ఏ విధంగా న్యాయవ్యవస్థను తప్పుదారి పట్టించినారో స్పష్టమవుతుంది. రాజ్యాంగ వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన పార్లమెంటు సభ్యునిగా రాహుల్ గాంధీ, ఈ దేశంలో జరుగుతున్న అవినీతిని అన్యాయాన్ని ప్రశ్నించినందుకు జైలుకు పంపి వారిని ప్రజలకు దూరం చేయాలని అనుకుంటే, భారత దేశ ప్రజల కోసం వారి సంక్షేమం కోసం ఈ దేశ రక్షణ కోసం పార్లమెంటు లోపల ఉన్నా పార్లమెంటు నుండి నన్ను బహిష్కరించినా ప్రశ్నిస్తూనే ఉంటానని అవసరమైతే జైలుకు వెళ్లడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను కానీ వెనకడుగు వేసేది లేదని రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ రాహుల్ గాంధీ ప్రశ్నించినట్లుగా 23 వేల కోట్ల రూపాయల ఆదాని పెట్టుబడిలపై జాయింట్ పార్లమెంటరీ యాక్షన్ కమిటీ వేయాల్సిందేనని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బోఫోర్స్ కుంభకోణం పై, కామన్వెల్ కుంభకోణంపై, 2జీ కుంభకోణం పై జాయింట్ యాక్షన్ పార్లమెంటరీ కమిటీ వేసి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవడం జరిగిందని దమ్ముంటే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం




ప్రధాని ఆర్థిక లావాదేవీల పై జేపీసీ వేసి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని లేదంటే రాహుల్ గాంధీ తో పాటు ఈ దేశ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆగదని ఈ దేశానికి దేశ ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై పోరాటం కొనసాగుతుందని హెచ్చరించినారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ మేడిపల్లి సత్యం డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నాయకులు వైద్యుల అంజన్ కుమార్ సమద్, నవాబ్, ఎండి తాజ్, పత్తి కృష్ణారెడ్డి, వెన్న రాజ మల్లయ్య, మడుపు మోహన్, మల్యాల సుజిత్ కుమార్, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, సయ్యద్, అఖిల్, నాగి శేఖర్, గడ్డం విలాస్ రెడ్డి, కాడే శంకర్, బొబ్బిలి విక్టర్, కొరివి అరుణ్ కుమార్, పొన్నం మధు, కంది తిరుపతి రెడ్డి, పురుమళ్ళ మనోహర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, బాల బద్రి శంకర్, శ్యామ్ సుందర్, ఎర్ర శ్రీనివాస్, నెల్లి నరేష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మామిడి సత్యనారాయణ రెడ్డి, షబానా మహమ్మద్, జీడి రమేష్, సలీముద్దీన్, ఎస్.డి. అజ్మత్, బత్తిని చంద్రయ్య, గౌడ్ రాజ్ కుమార్, నదీమ్, ఆశిక్ పాషా, హనీఫ్, నాగుల సతీష్, ముక్క భాస్కర్, ముల్కల కవిత, పరదాల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కె.ఎమ్.ఆర్. సీజన్ 2 టోర్నమెంట్ని ప్రారంభించిన మంజులరెడ్డి

- యువసేన సభ్యుల బైక్ ర్యాలీతో గ్రౌండ్ చేరుకున్న మంజులక్క

**చిగురుమామిడి మార్చి 31 ( ప్రజామంటలు):** పార్టీ, రంగు, జెండాలతో సంబంధం లేకుండా తాను హుస్నాబాద్ ఎమ్మెల్యే పదవిలో మాత్రమే ఉండాలని కోరుకుంటున్నారని సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి అన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఏదో ఒక గుర్తుతో పోటీ చెయ్యడానికి కూడా సిద్ధంగా ఉన్నానని పునరుద్ఘాటించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కెఎమ్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 ను సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి ఘనంగా ప్రారంభించారు. అంతకుముందు ఆమె మహిళలు, యువకులతో కలిసి హుస్నాబాద్ పట్టణం లోని అంబేద్కర్, నెహ్రూ, గాంధీ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి బైక్ ర్యాలీగా క్రీడా మైదానానికి చేరుకున్నారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసి, క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం మహిళలకు, యువకులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మంజుల రెడ్డి మాట్లాడుతూ మంజులక్క యువసేన జెండా హుస్నాబాద్ నియోజక వర్గంలో కచ్చితంగా ఎగురుతుందన్నారు. నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలుగా సేవ చేస్తూ కష్టపడుతున్న మహిళనైన తనకు ఆ భగవంతుడు ఒక్క అవకాశం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అహర్నిశలు కష్టపడుతూ చదువుకుంటున్న నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం, అధికార యంత్రాంగం చెలగాట మాడుతోందని, దానికి టిఎస్పిఎస్సి పేపర్ లీకేజీ వ్యవహారమే నిదర్శనమన్నారు. వెనుకబడి లోపభూయిష్టంగా ఉన్న ఈ రాజకీయ వ్యవస్థలో మార్పు అనేది మంజులక్క యువసేన తోనే ప్రారంభం కావాలన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ఎల్లమ్మ తల్లి సాక్షిగా వచ్చే సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ను




మరింత గ్రాండ్ గా నిర్వహిస్తానన్నారు. నియోజకవర్గంలో మహిళలు, యువకులు తనకు ఎక్కడికి వెళ్ళినా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు, క్రీడకారులు, పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడుకోలు సమావేశం

- ప్యాడ్స్, పెన్స్ వితరణ
- వంద శాతం ఉత్తీర్ణత తీసుకురావాలి
- హెచ్.ఎం. దుర్గాభవాని

**వేలేరు మార్చి 31 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు తమ జానియర్ విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు దుర్గాభ వాని అధ్యక్షతన ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు వ్రాయబోతున్న విద్యార్థులకు మల్లికార్జున ఫర్టిలైజర్ యాజమని బొజ్జ రాజు, మల్లికార్జున్ యాదవ్ తన స్వంత ఖర్చులతో ప్యాడ్స్, పెన్స్, తదితర వస్తువులను వితరణ చేసారు. ఈ సందర్బంగా మల్లిఖార్జున ఫర్టిలైజర్ రాజు యాదవ్ మాట్లాడుతూ.... నేను నా బాల్యంలో మల్లికుదుర్ల హైస్కూల్లోనే చదువుకున్నానని నేను విద్య నేర్చుకున్న హైస్కూల్ కు ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు,ప్యాడులు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి మల్లికుదుర్ల హైస్కూల్ కు మంచి పేరు తేవాలని వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవాని మాట్లాడుతూ.... పదో తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి 100 శాతం ఉత్తీర్ణత తీసుకురావాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. అదేవిధంగా తొమ్మిదో తరగతి



విద్యార్థులకు పదో తరగతిలోకి స్వాగతం పలుకుతూ ఈ సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చాడ సరిత, గ్రామ సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ గోవిందా సురేష్, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐడీహెచ్ కాలనీలో కుక్కల బెడద

### ఆందోళనలో స్థానిక కాలనీ వాసులు

**సికింద్రాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీలో ఇటీవల కుక్కల బెడద తీవ్రంగా ఉందని స్థానిక కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. బైక్ లపై వెళ్తుంటే వెంటబడి కరుస్తున్నాయని,



కొన్నిసార్లు బైక్ లపై కిందపడి జనాలు గాయాలపాలవుతున్నారని వారు వాపోయారు. చిన్న పిల్లలు, వృద్దులు రోడ్లపైకి రావడానికే జంకుతున్నారని అన్నారు. ఐడీహెచ్ కాలనీ, బోయిగూడ, భోలక్ పూర్ లో ఏన్నాడు లేని విధంగా కుక్కలు గుంపులు, గుంపులుగా కనిపిస్తున్నాయని, వెంటనే జీహెచ్ఎమ్సీ అధికారులు స్పందించి తమ ప్రాంతంలో కుక్కల బెడదను నివారించాలని బీజేపీ నాయకులు అంగముత్తు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.



జగిత్యాలలో గానకోకిల కళానితన్ వారి 31వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చేర్ పర్సన్, బిజేపి నాయకురాలు బోగ శ్రావణి ప్రవీణ్ తో ఈ కార్యక్రమంలో 'బొట్ల బొట్ల చీరగట్టి....' అంటూ నృత్య ప్రదర్శన నిచ్చి ప్రశంసలు పొందిన " అలిశెట్టి ఆన్యూ" శాతవాహన యు.పి.ఎస్. వాణీ నగర్, 5 స్టాండర్డ్ విద్యార్థిని

## ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డి ప్రమాణ స్వీకారం

### హాజరైన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోటా నుంచి విజయం సాధించిన ఏవీఎన్ రెడ్డి శుక్రవారం శాసనమండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణాస్వీకారం చేశారు. ఈసందర్భంగా పలువురు బీజేపీ సీనియర్ నాయకులు



ప్రమాణా స్వీకరోత్సవ కార్యక్రమానికి హాజరై ఏవీఎన్ రెడ్డి కి శుభాకాంక్షలు చెప్పారు. మాజీ మంత్రి, మాజీ ఎన్.డీ.ఎమ్.ఏ వైస్ ప్రెసిడెంట్ మర్రి శశిధర్ రెడ్డి ఈసందర్భంగా ఏవీఎన్ రెడ్డి కి శుభాకాంక్షలు చెప్పి, అభినందించారు. టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో బీజేపీ బలపరిచిన అభ్యర్థి విజయం సాధించడం రాష్ట్ర రాజకీయంలో మార్పు ప్రారంభమైందనడానికి సూచకమని మర్రి శశిధర్ రెడ్డి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## హిమ్మత్ రావుపేట సర్పంచ్‌కు జాతీయ పురస్కారం

**హైదరాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవం 2021-22 కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం హిమ్మత్రావుపెట్ గ్రామానికి జాతీయ స్థాయి పురస్కారాన్ని పురపాలక ఐటి శాఖ మంత్రి కేటీఆర్ పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి



దయాకర్ రావు, జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పంచాయత్ రాజ్ సెక్రెటరీ సందీప్ సూల్తనియా, పంచాయత్ రాజ్ కమీషనర్ హనుమంతరావు చేతులు మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పునుగోటి కృష్ణారావు, పాక్స్ ఛైర్మెన్ మేన్నేని రాజనర్సింగారావు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడిస్ మంద మకరంద, సీఈఓ రామానుజన్ చార్యులు, డిపిఓ నరేష్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మొగిలిపేటలో పౌరహక్కుల దినోత్సవం

**మల్లాపూర్ మార్చి 31 (ప్రజామంటలు):** మండలంలోని మొగిలిపేట గ్రామంలో మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటి తహసీల్దార్ శ్రావణి మాట్లాడుతూ..అంటరానితనాన్ని నిర్మూలించడం, దళితులను




దేవాలయాలలోకి రాకుండా నిషేధం గురించి, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేరుగా కూర్చోబెట్టడం గురించి, సామూహిక సహపంక్తి భోజనాలలో వేరుగా కూర్చోబెట్టడం గురించి ప్రసంగించారు. దళితులు సమాజంలో అంతర్భాగమని వారిని చిన్న చూపు చూడడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇలాంటి రుగ్మతలు ఎక్కడా జరిగినా తమకు సమాచారం అందించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వనతడుపుల నాగరాజు, అంబేద్కర్ సంఘ సభ్యులు మద్దెల శ్రీనివాస్, గ్రామస్తులు ముక్కెర రాజేంధర్, జరుపుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన నిర్మాణానికి స్థల పరిశీలన

**సికింద్రాబాద్ మార్చి 31 ( ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ మేకల మండి ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ అడిషనల్ క్లాస్ రూమ్స్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రి తలసాని



శ్రీనివాస్ 6 అదనపు తరగతి గదులను మంజూరు చేయించారని కార్పొరేటర్ హేమలత, పార్టీ ఇంచార్జీ పవన్ కుమార్ తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులను ఇక్కడున్న ప్రభుత్వ స్థలంలో నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. కార్యక్రమంలో విద్యా, సంక్షేమ మౌలిక వసతుల కల్పన అభివృద్ధి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండీ. షఫి, డిప్యూటి ఐఓఎస్ కస్తూరి, డిప్యూటీ ఈఈ సంజీవయ్య, ఏఈ శ్రావణ, నాయకులు రాజు, మహేశ్, శ్రీనివాస్, నాగలక్ష్మీ, ఉన్నతపాఠశాల సాధన కమిటీ కో%--%కన్వీనర్లు నర్సింగ్ రావు, శేషగిరిరావులు పాల్గొన్నారు.

## నేడే బాలానగర్‌లో ఉచిత వైద్య, ఆరోగ్య ఔషధ శిభిరం

**సికింద్రాబాద్ మార్చి 31 ( ప్రజామంటలు):** హైదరాబాద్ బాలానగర్ లోని చెరబండ రాజునగర్ కమ్యూనిటీ హాల్ లో నేడు ఏప్రిల్ 1 శనివారం రోజున కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సీఎస్ఆర్)





సహకారంతో ఉచిత వైద్య, ఆరోగ్య ఔషద శిభిరాన్ని నిర్వహించనున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు నిర్వహించే ఫ్రీ హెల్త్ క్యాంపులో నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటి ఆసుపత్రికి చెందిన జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్, గైనకాలజీ వైద్య నిపుణులు వివిద వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందచేస్తారని వారు వివరించారు. ఈసందర్భంగా డయాబెటిస్, బీపీ, వేయిట్, ఈసీజీ, ఫిజియోథెరపీ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారు. బాలానగర్ ప్రాంత ప్రజలు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## నిద్రపోతున్న "త్రినేత్రాలు"

**మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి**

**భీమదేవరపల్లి మార్చి 31 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని కొత్తపల్లి స్టేజ్ వద్ద ఏర్పాటుచేసిన నిఘా నేత్రాలు (సీసీ కెమెరాలు) స్తంభాలకు అలంకారప్రాయంగా బిగించబడి ఉన్నాయి. ఇవి గత కొంతకాలంగా పనిచేయడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. అటు అధికారులు గానీ, ఇటు ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న దాఖలు లేవు. ఇటీవల కొత్తపెల్లి శ్రీ దత్త



సాయి క్షేత్రంలో దొంగలు పడి హుండీలను ఎత్తుకుపోయిన సంఘటన విధితమే. కానీ వీటికి సంబంధించిన ఏ వైపు నుండి కూడా సిసి పుటేజ్ లేకపోవడం దురదృష్టకరం. సిద్దిపేట – హనుమకొండ ప్రధాన రహదారిలో ఉన్న కొత్తపల్లి స్టేజి వద్ద సీసీ కెమెరాలు పట్టించుకునే నాధుడే కరువయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతిరోజు వేలాది మంది వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో చాలా ప్రమాదాలు ఈ రోడ్డుపై జరిగాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ కెమెరాలు బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రాణాలు తెగించి డ్యూటీలు చేస్తే ప్రతిఫలం ఇదా..?!

- గాంధీ ఔట్ సోర్సింగ్ కోవిడ్-19 పేషంట్ కేర్ సిబ్బంది ఆవేదన
- 244 మందికి టెర్మినేషన్ లెటర్స్
- గాంధీ ఆవరణలో సిబ్బంది ధర్నా

**సికింద్రాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** కరోనా మహామ్మారి విలయతాండవం చేస్తున్న రోజుల్లో గాంధీ ఆసుపత్రిలో ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలు తెగించి, కోవిడ్ పేషంట్లకు సేవలు చేసిన తమకు సర్కారు ఇచ్చే ప్రతిఫలం ఇదా..? అంటూ గాంధీ ఆసుపత్రి కోవిడ్ %--%19 పేషంట్ కేర్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ 1 నుంచి డ్యూటీలకు రావద్దు... మీ కాంట్రాక్ట్ అయిపోయింది... మిమ్ములను తొలగిస్తున్నాం.... అంటూ ఆయా కాంట్రాక్ట్ కంపెనీలు శుక్రవారం గాంధీలోని 244 మంది పేషంట్ కేర్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి టెర్మినేషన్ లేఖలను పంపించడంతో పాటు ఆసుపత్రి గోడకు తొలగించిన సిబ్బంది వివరాల జాబితాను అతికించారు. కోవిడ్ పాండమిక్ లో కోవిడ్ నోడల్ కేంద్రమైన గాంధీ ఆసుపత్రిలో కరోనా పాజిటివ్ పేషంట్లకు సేవలందించేందుకు గాను ప్రభుత్వం 244 మందిని ఔట్ సోర్సింగ్ పద్దతిన 2020 మే నెలలో ఒక ఏడాది కాలానికి గాను నియమించింది. ఆ తర్వాత రెండు, మూడో దశ కరోనా దృష్ట్యా వీరిని మరో రెండు ఏండ్ల పాటు వీరి సర్వీస్ ను పొడగించారు. అయితే ఇటీవల కోవిడ్ తగ్గుముఖం పట్టడంతో వీరి కాంట్రాక్ట్ పీరియడ్ ను పొడగించకుండా, వీరిని విధుల్లో నుంచి తొలగించేందుకు నిర్ణయం తీసుకుంది. దాంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి రోజు మార్చి 31 వీరి లాస్ట్ వర్కింగ్ డే అయింది. ఈమేరకు టెర్మినేషన్ లేఖలు అందుకున్న సిబ్బంది శుక్రవారం గాంధీ ఆసుపత్రి ఆవరణలో ధర్నా నిర్వహించి, తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజారావును కలసి తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈసందర్బంగా వారు మీడియాతో మాట్లాడుతూ..యంగ్ ఏజ్ లో ఉన్న తాము అత్యంత ప్రమాదకర పరిస్థితులు నెలకొన్న కోవిడ్ సమయంలో గాంధీ ఆసుపత్రిలో పేషంట్ కేర్ ఉద్యోగులుగా ఎందరో కోవిడ్ పాజిటివ్ పేషంట్లకు తమ ప్రాణాలను తెగించి, సేవలు చేశామన్నారు. ఆసమయంలో మాతో కలసి పనిచేసిన ఐదుగురు కోవిడ్ సోకి ప్రాణాలు కూడ కొల్పోయారు... కాని ఇప్పుడు కోవిడ్ సమస్య లేదన్న సాకుతో తమను అర్ధాంతరంగా విధుల్లో నుంచి తొలగించడం అన్యాయమన్నారు. ఇలా అర్ధాంతరంగా ఉద్యోగాల్లో నుంచి తొలగిస్తామని తెలసి ఉంటే, ముందే తాము ఉద్యోగాల్లో చేరే వాళ్ళం కాదన్నారు. టెంపరరీ ఉద్యోగాలని అగ్రిమెంట్ లో కూడ లేదని, తాము వాటిపై సంతకాలు చేయలేదన్నారు. గాంధీలో జాబ్ చేస్తే పర్మినెంట్ అవుతాదన్న నమ్మకంతోనే ఇన్నాళ్ళు ప్రాణాలు తెగించి పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం సాధారణ పేషంట్లు వేలాది మంది



అడ్మిట్ అయి చికిత్స పొందుతున్నారని, తాము విధులకు దూరమైతే ఆసుపత్రిలో పేషంట్లను పట్టించుకునే వారు ఉండరన్నారు. హెల్త్ మినిస్టర్ హరీష్ రావును కలసి తమను తొలగించవద్దని కోరుతామని పేషంట్ కేర్ సిబ్బంది యాదలక్ష్మీ, తేజ, స్వప్న, శివ, సందీప్, రాజేందర్, సాయి, మనోజ్, జంగయ్య లు పేర్కొన్నారు.

**పేషంట్లకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు:**
**ప్రొ. రాజారావు, సూపరింటెండెంట్**

కోవిడ్ పేషంట్ల కు సేవలందించేందుకు గాను వీరిని ఔట్ సోర్సింగ్ పద్ధతిన విధుల్లోకి తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం కోవిడ్ పరిస్థితులు సాదారణంగా మారినందున ప్రభుత్వ సూచనల మేరకు కోవిడ్-19 పేషంట్ కేర్ సిబ్బంది సర్వీస్ ను పొడగించడం లేదు. గాంధీ పేషంట్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం.

## దేశాన్ని తాకట్టు పెడుతున్న నరేంద్ర మోడీ

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్ 31 మార్చి (ప్రజామంటలు):** హుస్నాబాద్ లో అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వానికి రావాల్సిన పన్నులు, బ్యాంకు అప్పులను ఎగవేసినోల్లకే నరేంద్ర మోడీ రాచబాటలు వేస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బిజేపి ప్రభుత్వం దేశాన్ని తాకట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తున్నారని ప్రజాస్వామ్యం అభాసు పాలు చేస్తున్నారని బిజెపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం టోల్ టాక్స్,ఔషధాలు ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై అధికభారం మోపిందని బిజెపి యే అని బిజెపి 9 ఏండ్లు పాలనలో మోడీ సర్కారు168 లక్షాల కోట్ల అప్పులు చేసిందని రాష్ట్రలు అప్పులుకు కేంద్ర ప్రభుత్వమే కారణమని విమర్శించారు. బిజెపి యన్ డిఏ వర్గలకు కొమ్ము కాస్తు రాజకీయ నేరాలకు పాల్పడిన కేంద్రం ప్రభుత్వ విధానాల మూలంగా దేశంలో రాజకీయ వ్యవస్థ విచ్చలవిడిగా తయారైందని విధానాల మూలంగా అధాని,అంబానిల ఆస్తులు రెట్టింపు అయ్యాయని పేదల బతుకులు మాత్రం అగయ్య గొచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర




సమితి సభ్యులు గడిపె మల్లేశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, అక్కన్నపేట మండల కార్యదర్శి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు తెస్తానని ఎంపి అర్వింద్ మోసం

- పసుపు బోర్డు కు పంగనామంపై రైతులు కన్నెర్ర
- నిజామాబాద్ వ్యాప్తంగా వెలసిన ఫ్లెక్సీలు
- "పసుపు బోర్డు... ఇది మా ఎంపీగారు తెచ్చిన పసుపు బోర్డు"
- వినూత్న తీరిలో నిరసన....

**నిజామాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** జిల్లా వ్యాప్తంగా పసుపు రంగు బోర్డులు పెట్టి, ఇదే మా ఎంపీ తెచ్చిన పసుపు బోర్డు అని ఫ్లెక్సీల ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో అయిదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని వాగ్దానం చేసి బాండ్ పేపర్ రాసిచ్చిన ఎంపీ అరవింద్ నిజామాబాద్ కి వచ్చి పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్, రామ్ మాధవ్, పసుపు బోర్డుకు పంగనామం పెట్టడంపై భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై నిజామాబాద్ రైతులు కన్నెర్ర జేశారు. పసుపు బోర్డును ఏర్పాటు చేసే ప్రతిపాదన లేదని కేంద్ర వాణిజ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ పార్లమెంటులో ప్రకటించిన విషయం విధితమే. ఈ ప్రకటనతో రైతుల ఆగ్రహం కట్టలుతెంచుకుంది. పార్లమెంటు వేదికగా మోసం మరోసారి బట్టబయలైందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకు నిరసనగా స్థానిక బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ నిర్వాకాన్ని ఎండగడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా "పసుపు బోర్డు... ఇది




మా ఎంపీ గారు తెచ్చిన పసుపు బోర్డు" అని పేర్కొని ఉన్న పసుపు రంగు ఫ్లెక్సీలను రైతులు కట్టారు. తమను స్థానిక ఎంపి అర్వింద్ మోసం చేశారని రైతులు భావిస్తున్నారు.

## మున్సిపల్ సాధారణ సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు

- ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు

**ధర్మపురి మార్చి 31 (ప్రజామంటలు):** మున్సిపల్లో జరిగిన సాధారణ సమావేశం ప్రారంభం కాగానే.... హాజరైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సంగనభట్ల సంతోషి, జక్కు పద్మ, గరిగే అరుణ గార్లపై ఒక్కసారిగా ఛైర్పర్సన్ సంగి సత్తెమ్మ గారు,వైస్ ఛైర్మన్,బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు ముకుమ్మడిగా వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. గత మూడు రోజుల క్రితం.. మున్సిపల్ కమిషనర్, ఛైర్పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీటింగ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల ను ఎందుకు పిలవలేదు. మహిళ కౌన్సిలర్లకు బదులు వారి భర్తలు అధికారిక మీటింగ్ లో ఎలా పాల్గొంటారు అనే అంశాలు పాత్రికేయులకు సమాచారం ఇచ్చినందుకుగాను......గౌరవ ఛైర్పర్సన్ వైస్ ఛైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు 'ప్రెస్' వాళ్లకు మీరెందుకు సమాచారం ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ మహిళా కౌన్సిలర్ల పై ఎదురుదాడి చేస్తూ వ్యక్తిగత దూషణలకు దిగారు. వ్యక్తిగత దూషణలకు నిరసనగా సమావేశాన్ని బహిష్కరించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సంగనబట్ల సంతోషి మాట్లాడుతూ.... ధర్మపురి ప్రజలకు సంబందించిన సమస్యలు త్రాగునీరు, విధి కుక్కల స్వైర విహారం, రోడ్లపై అవులు వదిలివేసి యజమానులపై చర్యలు,పార్కింగ్,రోజువారి మార్కెట్ కు సంబంధించి పెండింగ్ బకాయిలు (సుమారు 40 లక్షలు), అసాధారణ ఇంటి పన్ను, తైబజర్ రద్దు,మిషన్ భగీరథ, కరెంట్ పోల్స్ సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తున్నందుకే పరిష్కరించలేక, జవాబు చెప్పలేక ఇలా



మహిళ కౌన్సిలర్లని కూడా చూడకుండా దూషణలకు దిగడం సరికాదన్నారు. ఛైర్పర్సన్ సహచర కౌన్సిలర్ల తో మాట్లాడే భాష విధానం నేర్చుకోవాలని హితవు పలికారు. మీరేన్ని దాడులకు దిగిన ప్రజల సమస్యలపై ,ప్రజల పక్షాన పోరాడుతమని అన్నారు.

## సరస్వతి దేవాలయం సందర్శించిన ఎస్.ఎస్.సి. విద్యార్థులు

**హుజురాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షల సమయం దగ్గర పడడంతో పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపంలోని పాటిమీది హనుమాన్ సహిత సరస్వతి దేవి ఆలయాన్ని



హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకుని ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించేలా శ్రీ సరస్వతీ మాత ను వేడుకున్నామన్నారు. అలాగే చదువు నేర్పిన గురువులను పూజించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గట్టు మల్లన్న స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**వేలేరు మార్చి 31 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని మల్లికుదుర్ల గ్రామ శివారులో గల శ్రీ గట్టు మల్లికార్జునస్వామి ఆలయ హుండీలను ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వరరావు, దేవాదాయ ధర్మాదాయ వరంగల్



డివిజన్ పరిశీలకులు జి. సంజీవరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ పేరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ... గత 10 రోజులకు సంబంధించిన 4 హుండీలను తెరిచి లెక్కించగా రూ. 1,15,507 (లక్ష పదిహేను వేల ఐదువందల ఏడు రూపాయలు) వచ్చిందని తెలిపారు. సంవత్సర ఆదాయం మొత్తం కలిపి రూ. 24,49,807 (ఇరవై నాలుగు లక్షల నలబై తొమ్మిది వేల ఎనిమిది వందల ఏడు రూపాయలు) ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోదల రాజిరెడ్డి డైరెక్టర్ లు కుమారస్వామి, శ్రీలత రవీందర్, చేరాలు, ఆలయ అర్చకులు వినయ్ శర్మ, మహేష్ శర్మ, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉండాలి

**ఎమ్.ఈ.ఓ. కె.వి. నర్సింహారెడ్డి**

**హుజురాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని బోర్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చీరంశెట్టి ఉమాదేవి అధ్యక్షతన జరిగిన పదవ తరగతి వీడ్కోలు సమావేశం లో ముఖ్య




అతిథి గా మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహారెడ్డి హాజరై ప్రసంగిస్తు విద్యార్థినీ విద్యార్థులు ప్రతీక్షణం ఆత్మవిశ్వాసంతో ఉండాలన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాలను స్ఫురణ చేసుకుంటూ.. ఇన్నాళు మీరు 10 జీపిఏ సాధించేట్టు వెనక ఉండి నడిపించిన ఉపాధ్యాయనీ ఉపాధ్యాయుల సలహాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ జూపాక కుమారస్వామి, ఉపాధ్యాయులు తోకల శివారెడ్డి, గంగా చారి, బండ రాజి రెడ్డి, పొలంపల్లి ఆదర్శన్ రెడ్డి, అంజనేయ స్వామి, శారదా, పద్మజ, ఉమాదేవి, సత్యనారాయణ, సి ఆర్ పి రంగు దామోదరా చారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో డాక్టరేట్ పొందిన మండల వాసి

**భీమదేవరపల్లి మార్చి 31 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో పీహెచ్డీ చేసి డాక్టరేట్ పొందిన మొట్టమొదటి వ్యక్తిగా భీమదేవరపల్లి మండలానికి చెందిన గడిపె వినయ్ గుర్తింపు తెచ్చుకున్నాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పురు గ్రామానికి చెందిన గడిపె వినయ్ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి అగ్రానమి విభాగంలో డాక్టర్ పట్టా అందుకున్నాడు. ఏఈఓ గా



ఉద్యోగం సాధించి, అనంతరం ఉద్యోగానికి రాజీనామా చేసి పీహెచ్డీకి వెళ్ళాడు. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో పీహెచ్డీ పూర్తి చేసిన వినయ్ ని పలువురు అభినందించారు.

# జనగామ మున్సిపల్ సమావేశం బహిష్కరించిన కాంగ్రెస్, బిజెపిలు

**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి





కౌన్సిలర్స్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, బొట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఏజెండా అంశాలను ఏ ఒక్క అంశం కూడా వార్డుకు సంబంధం లేని అభివృద్ధికి నోచుకోని ఎజెండాలో పొందుపరిచారని, ప్రతి వార్డుకు 5 లక్షలు అభివృద్ధి పనులు కేటాయించాలని లేని పక్షం లో ఎజెండా అంశాలు ఆమోదించేది లేదని అని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మల్లేష్, రామచందర్ మాట్లాడుతూ వార్డుకు ఐదు లక్షలు అభివృద్ధి పనులు ప్రకటిస్తేనే ఎజెండా ఆమోదిస్తామని లేని పక్షంలో బహిష్కరిస్తామని తెలిపారు. ఈ విషయమే కొందరు టీఆర్ఎస్ కౌన్సిలర్లు కూడా మద్దతు తెలిపారు. సరైన సమాధానం రాని పక్షంలో బిజెపి కాంగ్రెస్ కొందరు టిఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించారు.

# హెల్మెట్ ధరించినా దక్కని ప్రాణం...

**రోడ్డు ప్రమాదంలో మహిళా టీచర్ మృతి**

**కొన్నేళ్ల కిందట చనిపోయిన భర్త**

**ఇప్పుడు అనాధలైన పిల్లలు**

**కరీంనగర్ మార్చి 31 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలోని అల్కాపురి కాలనీలో నివాసం ఉంటున్న బండ రజిత. ఇల్లంతకుంట మండలం మోడల్



స్కూల్లో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న రజిత ఉదయం తన స్కూటీ పై వెళ్తూ పద్మ నగర్ లోని ఓ బై పాస్ రోడ్ ప్రక్కనున్న ప్రైవేట్ స్కూల్ వద్ద తన వాహనాన్ని నిలిపే సమయంలో తన స్కూటి ని రెడీమిక్స్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రజిత స్వగ్రామం శంకరపట్నం మండలం గద్ద పాక గ్రామం మృతురాలి భర్త (ప్రస్తుత) ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ దగ్గర అడ్వకేట్ గా విధులు నిర్వహిస్తుండేవారు. గత 8 సంవత్సరాల క్రితం హార్ట్ ఎటాక్ తో మరణించారు. వీరికి ఇద్దరు పిల్లలు (కుమారులు) ఉన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. శుక్రవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయ వాచ్ మెన్ దాసరి మల్లేశం పదవి



విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... దాసరి మల్లేశం గత 17 సంవత్సరముల నుండి సుదీర్ఘ సర్వీసు చేసి నేడు పదవి విరమణ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, యుగంధర్, ఏతేశాం, దేవా సింగ్, మరియా, గంగా భవాని, క్లాస్ ఫోర్త్ యూనియన్ నాయకులు కిష్టయ్య, నాగరాజు, ఉస్మాన్, కోటయ్య, నరసింహులు, సాయి చరణ్ తదితరులు దాసరి మల్లేషం ని శాలువా మెమొంటో ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షా స్వాములకు సామూహిక భిక్ష

**జగిత్యాల మార్చి 31 (ప్రజామంటలు):** పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం ఆవరణలో హనుమాన్ దీక్షాపరులకు భిక్ష నిర్వహించారు. భిక్ష అనంతరం దీక్షాపరులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు



తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... నిత్యం దేవుడి స్మరణతో సమాజహితం కోరుతూ సమాజాన్ని ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయిస్తున్న దీక్షాపరులు ధన్యజీవులు అని అన్నారు. కొండగట్టు ఆంజనేయస్వామి కృప, కటాక్షలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, కొత్త మోహన్, కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, రేపల్లె కృష్ణహరి, సామ్రాట్, రమేష్ రావు, పుప్పాల అశోక్, నక్క జీవన్, కమటాల శ్రీనివాస్, గోపి, బొల్లి శేఖర్, చిట్లా అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలి

- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి
- ఎమ్మెల్యే సాగర్ రావు

**కోరుట్ల మార్చి 31 (ప్రజామంటలు):** వార్డులలోని సమస్యల పరిష్కారానికి అధికారులు సహకరించాలని, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎమ్మెల్యే సాగర్ రావు. కోరుట్ల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో కోరారు. పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన ఈరోజు కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో 33 అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వేసవి కాలం లో తాగునీటి సమస్యను పరిష్కరించుటకు మరియు చెట్లను సంరక్షించుటకు టాంకర్ ల ద్వారా నీరు అందించుటకు గాను రూ. 10.00 లక్షలతో ప్రైవేట్ టాంకర్ లను ఏర్పాటు చేసుకొనుటకు, రంజాన్ సందర్భంగా ఏర్పాట్లకు రూ.4 లక్షలు, కేసీఆర్ కాలనీ లో బాత్ రూం పైప్ లికేజి మరమ్మత్తుకు రూ. 3.00 లక్షలు, వివిధ రకాల పూల మొక్కలను కొనుగోలుకు రూ. 2. 00 లక్షలు, బాబు జగ్జీవన్ రామ్ జయంతి మరియు డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏర్పాట్లకు ఆమోదం తెలిపారు. తదనంతరం పలు వార్డ్ లలో కరెంట్ పోల్స్ కు సంబందించిన సమస్యలను ఎలక్ట్రికల్ ఎడిఈ తెలిపారు. మిషన్ భగీరథ లీకేజీ లను వెంటనే పరిష్కరించాలని కౌన్సిలర్స్



కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, చైర్ పర్సన్ అన్నం లావణ్య, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ మున్సిపల్ కమిషనర్ ఎం.డి. అయాజ్ పాల్గొన్నారు.

# హిందూ ఐక్యత కోసమే భజరంగ్ దళ్ ర్యాలీలు

- విశ్వ హిందు పరిషత్


**హైదరాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** సమస్త హిందూ యువకుల ఐక్యత కోసమే భజరంగ్ దళ్ నిర్విరామంగా కృషి చేస్తోందని విశ్వహిందూ పరిషత్ పేర్కొంది. యువతలో దైవభక్తి, దేశభక్తి నింపి ధర్మ వీరులను తయారు చేస్తోందని చెప్పింది. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సురేందర్ రెడ్డి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, విహెచ్పి ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, ధర్మ ప్రసార్ రాష్ట్ర సహ ప్రముఖ్ సుభాష్ చందర్ విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ ఆరవ తేదీన భాగ్యనగర్ లో నిర్వహించే "వీర హనుమాన్ విజయ యాత్ర – హిందూ శక్తి ప్రదర్శన" కు సంబంధించిన గోడపత్రికలు విడుదల చేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,600 స్థలాల్లో బజరంగ్ దళ్ కార్యకర్తలు హనుమాన్ జయంతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తారని చెప్పారు. భాగ్యనగర్ లో దాదాపు 3 లక్షల మంది యువకులతో రికార్డు స్థాయిలో భారీ ర్యాలీ కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలో బజరంగ్ దళ్ కార్యకర్తలు హిందూ శక్తి ప్రదర్శన ర్యాలీలో వైభవంగా నిర్వహిస్తారని వివరించారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు కమల్ వీరేష్, సాయం మహేష్



యాదవ్, అఖిల్, బిరాదర్ రాము, భరత్ వంశీ, సునీల్, రాము, ఉదయ్, రామ్ రెడ్డి, తిరుపతి, శ్రీను, భాను, తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి సభ్యునిగా ఏవీఎన్ రెడ్డి ప్రమాణ స్వీకారం

**జగిత్యాల మార్చి 31 (ప్రజామంటలు):** శాసనమండలి సభ్యునిగా ఏవీఎన్ రెడ్డి ప్రమాణ స్వీకారం. టీచర్ శాసన మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ....విద్యారంగ సమస్యలు అనేకమైనవి పేరుకపోయి ఉండటం వల్ల విద్యావ్యవస్థ కుంటుబడి పోయింది. 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు వచ్చే విధంగా పోరాడుతానని మరియు పండితులు పి ఈ టి ల అప్ గ్రేడేషన్ బదిలీలు పదోన్నతుల యొక్క షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని పిఆర్సి కమిటీ ని వేయాలని అలాగే పేరుకుపోయిన బిల్స్ అన్ని క్లియర్ చేయాలని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు మొదటి తేదీనే జీతాలు చెల్లించాలని వివిధ సమస్యలపై పోరాటానికి నేను ఎమ్మెల్సీగా గెలుపొందానని నాకు సంగాలు వేరు కాదు అన్ని సంఘాల మద్దతుతో గెలవడం వల్ల అందరి సమస్యలు నా సమస్యగా భావిస్తూ నిరంతరం మీ కోసం పోరాటం చేస్తానని కావున శాసన మండలి లో సమస్యలపై గల మెత్తుతానని శాసనమండలి సభ్యునిగా ఏవీఎన్ రెడ్డి శాసనమండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు, రాష్ట్ర అసోసియేట్



అధ్యక్షులు అయిల్నేని నరేందర్ రావు, కోర్ కమిటీ సభ్యులు, బి. మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ, శశి రెడ్డి మాజీ మంత్రి, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

# ఫేస్ బుక్ మిత్రుల ఔదార్యం

- పేద దంపతుల వైద్యం కోసం 1.21 లక్షలు సాయం

**ధర్మపురి మార్చి 31 (ప్రజామంటలు):** ధర్మపురి కొంత కాలం నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతూ, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిరుపేద దంపతులకు సామాజిక మిత్రులు 1.21 లక్షలు సాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్, తిరుపతి జిల్లా, వెంకటగిరి మండల కేంద్రానికి చెందిన యాళ్ల నాగరాజు, సునంద దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్ద కూతురు వివాహం జరిపించగా చిన్న కూతురు డిగ్రీ చదువుతుంది. సొంత ఇల్లు లేకపోవడంతో అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తుండగా ఆరేళ్ల క్రితం నాగరాజుకు నరాల సమస్య ఏర్పడడంతో నడవలేని స్థితిలో మంచానికే పరిమిత మయ్యాడు. భార్య సునందకు గర్భసంచి సమస్య ఏర్పడడంతో వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించాలని తెలపగా డబ్బులు లేక చేయించుకోవడం లేదు. ప్రభుత్వం అందించే పెన్షన్ తో పాటు, అదే వీధిలో టీ కొట్టు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వీరి సమస్యను ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ తన మిత్రుల ద్వారా తెలుసుకొని పేద దంపతులకు సాయం చేయాలని మార్చి 4న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సునంద బ్యాంక్ ఖాతా వివరాలను పొందు పరిచాడు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు ఇతర దాతలు రూ. 1.21 లక్షలు సాయం



అందించారు. వాటిలో భవిష్యత్తు అవసరాల కోసం రూ. 20 వేలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయగా మిగతా డబ్బులు వైద్యం కోసం వాడుకుంటారని రమేష్ తెలిపారు.

# పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్ష కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్



**హుజూరాబాద్ మార్చి 31 (ప్రజామంటలు):** ఏప్రిల్ 3 నుంచి జరుగబోయే పది పరీక్షలను పక్కద్బందిగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలవద్ద నిఘాను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ డిమాండ్ చేశారు. పది పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పరీక్ష కేంద్రలలో నిరంతరం విద్యుత్ సరఫరాతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని. ప్రథమ చికిత్స అందించేందుకు మందులు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కేంద్రాల వద్ద ఏఎన్ఎంలను, ఆశావర్కర్లను నియమించడంతో పాటు టెంట్, తాగునీటి వసతి కల్పించాలని. విద్యార్థులు పరీక్షలకు సమయానికి హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని, ర్యాంకుల కోసం కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్డదార్లు తొక్కే అవకాశం ఉందని, అటువంటి వాటికి అధికారులు అడ్డుకట్ట వేయాలని, ఆలా జరిగిన నేప థ్యంలో అ విద్యాసంస్థ ల గుర్తింపు రద్దు చేయాలన్నాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.

# హనుమాన్ దీక్షకులకు ముస్లింల భిక్ష

**ధర్మపురి మార్చ్31(ప్రజా మంటలు):** మతాలకు అతీతంగా ఈ రోజు తీగల ధర్మారం గ్రామములో హిందూ ముస్లిం భాయి భాయి అనే గొప్ప




సదుద్దేశంతో గ్రామములోని హనుమాన్ స్వాములకు అక్బర్ గారి ఇంటిలో బిక్ష పెట్టడం జరిగింది ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా మనమందరం ఒక్కటే అన్న భావన ఉండి మన భవిష్యత్ తరాలకు ఇలాంటి కార్యక్రమాలు మార్గదర్శకంగా ఉంటాయని చెప్పారు ఇట్టి కార్యక్రమములో హనుమాన్ స్వాములు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# శంబులింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న బిజెపి నాయకురాలు డా. బోగ శ్రావణి**

**జగిత్యాల మార్చి 31 (ప్రజా మంటలు):** సారంగాపూర్ మండలం లచ్చక్కపేట గ్రామంలో శ్రీ శంబులింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి



నాయకురాలు డా. బోగ శ్రావణి ప్రవీణ్ మరియు సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, యువ మోర్చా మండల ప్రెసిడెంట్ దిటి వెంకటేష్, ఆలయ వ్యవస్థాపకులు సిద్ధం మహేష్, యువమోర్చా నాయకులు లెక్కల సందీప్, బద్దెల గంగరాజాం, తాటిపాముల రాజు, బూత్ అధ్యక్షులు గోపినేని భూమేష్, తెలు నరేష్, ఆకుల వెంకటేష్, బిజెపి నాయకులు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపణీ

**జనగామ మార్చి 31 (ప్రజామంటలు):** జనగామ మండలం చౌడారం గ్రామం జడ్పి ఎస్ఎస్ లో 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు రమేష్ ఆర్థిక సహాయం తో పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఫౌండేషన్ అధ్యక్షుడు యాసారపు కరుణాకర్



విద్యార్థులు చదువు లో రాణించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజ్ ల పోటి పరీక్షలకు హాజరయ్యి మంచి మార్క్ లతో సీట్ లు పొందాలని ఆకాంక్షించారు. దాత రమేష్ ని శాలువాతో సత్కరించి ఫౌండేషన్ ద్వారాలు విద్యార్థులకు భవిష్యత్తు లో సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో హెడ్మాస్టర్ రమేష్ బాబు, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు దళిత రత్న చెప్పాల ప్రసాద్, దాత రమేష్, సర్పంచ్ ముక్క రాజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీటర్ ప్రమోషన్‌లో కిరణ్ బిజీ

టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తోన్న సినిమాల్లో ఒకటి మీటర్ . కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీ ఏప్రిల్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో కిరణ్ అబ్బవరం టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉంది. మీటర్ టీం ప్రస్తుతం కడపలోని ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఇనిస్టిట్యూట్‌కు వెళ్లింది. హీరోహీరోయిన్లు కిరణ్ అబ్బవరం, అతుల్యరవిని చూసేందుకు పెద్ద సంఖ్యలో మూవీ లవర్స్, విద్యార్థులు కాలేజ్‌కు తరలివచ్చారు. కిరణ్‌అబ్బవరంతో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి. మీటర్‌లో కోలీవుడ్ భామ అతుల్య రవి ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ సినిమాతో రమేశ్ కడూరి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్‌పై చిరంజీవి , హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సాయి కార్తీక్ సంగీతం అందిస్తున్నాడు. మీటర్ నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఓ బేబీ జారిపోమాకే, ఛమ్మక్‌ఛమ్మక్ పోరి సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. మరోవైపు మీటర్ టీజర్ కూడా సినిమాపై క్యూరియాసిటీని కలిగించడంతోపాటు అంచనాలు పెంచుతోంది. కిరణ్ అబ్బవరం ఇప్పటికే రూల్స్ రంజన్ లో కూడా నటిస్తుండగా.. మరోవైపు ఇటీవలే కొత్త ప్రాజెక్ట్ ఐం9ను కూడా లాంఛ్ చేశాడు. విశ్వకరుణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com